


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

- పొదిలిలో ఎస్సై అనుచిత ప్రవర్తన బాధాకరం
- బాధితుడు అవినాష్‌కు మంత్రి టీజీ భరత్ పరామర్శ
- ఎలాంటి కష్టమొచ్చినా తనను సంప్రదించాలని భరోసా



# సన్‌రైజ్ స్టేట్ నుంచి 2026కి స్వాగతం

*సన్‌రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో 2026లో తొలి సూర్యోదయం అరకు లోయ నుంచి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. ఈ మేరకు అరకు లోయలో సూర్యోదయం వీడియోలను సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు. 2026 కూడా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీయాలని సీఎం ఆకాంక్షించారు.*

## రాష్ట్ర ప్రజలకు.. కొత్త సంవత్సర కానుక



- 22ఏ జాబితా నుండి ఐదు రకాల భూముల తొలగింపు
- మరో నాలుగు రకాల భూములపై త్వరలో నిర్ణయం
- రెండు నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపైనా నిర్ణయం
- ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేస్తాం
- ఈ ఏడాది భూ నామ సంవత్సరం
- మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్

## ప్రజాభీష్టం మేరకే జిల్లాల పునర్విభజన

- కలువాయి, సైదాపురం, రాపూరు ఇక నెల్లూరులోనే
- కృష్ణపట్నం పోర్టునూ జిల్లాకే కేటాయించారు
- గూడూరు మూడు మండలాల విలీనం శుభపరిణామం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

## టీటీడీపీ కార్యకర్త కుటుంబానికి అండగా సీఎం చంద్రబాబు

- రూ.5 లక్షల ఆర్థికసాయం ప్రకటన



అమరావతి (చైతన్యరథం): తెలంగాణకు చెందిన టీడీపీ కార్యకర్త ఇటీవల మృతి చెందగా కుటుంబానికి టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అండగా నిలిచారు. కరీంనగర్‌కు చెందిన పార్టీ కార్యకర్త కళ్యాణపు ఆగయ్య మృతి చెందడంతో.. ఆయన కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## సంస్కరణల పథం.. అభివృద్ధి రథం



- గ్రామీణాంధ్రప్రదేశ్ ప్రగతి పరుగులు
- పల్లె పండగ 2.0తో గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలు
- ఐదు జిల్లాల పరిధిలో అమరజీవి జలధారలు
- మారుమూల గిరిజన గ్రామాల కోసం అడవి తల్లి బాట
- వన్యప్రాణి సంరక్షణకు హనుమాన్
- కుంకీలు, ఏఐ సాంకేతికతతో ఏనుగుల బెడదకు విముక్తి
- తన శాఖలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముద్ర

## నాటి జగన్ పాపాలు.. విద్యుత్ శాఖకు శాపాలు



- ఇప్పటికీ వెంటాడుతున్నాయి
- ట్రూ అప్ పేరుతో రూ.32,166 కోట్ల భారం మోపిన వైసీపీ
- విద్యుత్ కొనుగోళ్ల నియంత్రణతోనే ప్రజలపై భారం తగ్గిస్తున్నాం
- చంద్రబాబు అనుభవం, దూరదృష్టితోనే తొలిసారి ట్రూ డౌన్
- రూ.4498 కోట్ల ట్రూ అప్ ఛార్జీల నుంచి ఊరట
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

# రాష్ట్ర ప్రజలకు..
# కొత్త సంవత్సర కానుక

- 22ఏ జాబితా నుండి ఐదు రకాల భూముల తొలగింపు
- మరో నాలుగు రకాల భూములపై త్వరలో నిర్ణయం
- రెండు నెలల్లో ఫ్రీ హెూల్డ్ భూములపైనా నిర్ణయం
- ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేస్తాం
- ఈ ఏడాది భూ నామ సంవత్సరం
- మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ కొత్త సంవత్సర కానుక ఇచ్చింది. 22 ఏ జాబితాలో ఉన్న 5 రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై గురువారం సంతకం చేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు, భూ యజమానులకు ఉపశమనం కలిగించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశంతో గురువారం ఐదు రకాల భూములను 22 ఏ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. మరో నాలుగు రకాల భూములపై మంత్రుల బృందం సమావేశంలో చర్చించి వెనువెంటనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులకు, స్వాతంత్ర్య సమర యోధులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18.06.1954 కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రయివేట్ పట్టా భూములను 22ఏ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అదే విధంగా కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచే పరిస్థితి మారుస్తున్నామన్నారు. ఆ కొంత భూమిని సబ్ డివిజన్ చేసి దాన్ని మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచి మిగిలిన భూమి నంతా కూడా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అయితే షరతులతో కూడిన పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుండి తొలగించినప్పటికీ రీ సర్వే సమయంలో మరలా 22 ఏలో చేర్చిన చుక్కల భూములు, గతంలో 22 ఏ జాబితా నుండి తొలగించని చుక్కల భూములపై వెనువెంటనే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీవోఎం) సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అయితే ఐదు రకాల భూములకు సంబంధించి దాదాపు ఎనిమిది రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రమున్నా 22 ఏ జాబితా నుండి తొలగించాలన్నారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్, 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ లాంటి పాత రెవెన్యూ రికార్డులు, ఎసైన్మెంట్ రిజిస్టర్లు, డీఆర్ దస్త్రాలు, రికార్డ్ ఆఫ్ హెూల్డింగ్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, 8 ఏ రిజిస్టర్లు, డికెటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా 22 ఏ జాబితా నుండి తొలగించాలన్నారు. మరిన్ని పత్రాలు కావాలంటూ భూయజమానులను తిప్పుకోవద్దని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్రీ హెూల్డ్ భూములపైనా ఇప్పటికే జీవోఎం చాలా సార్లు చర్చించిందని, రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

### ఈ ఏడాది భూ నామ సంవత్సరం

గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని, వాటిన్నింటిపైనా గత ఏడాదిన్నర కాలం నుండి సమగ్రంగా విచారణ చేయిస్తాన్నామని చెప్పారు. అప్పుడు భూ అక్రమాలకు పాల్పడిన వారందరు ఈ ఏడాదిలో ఫలితం అనుభవిస్తారన్నారు. గత ఏడాది నకిలీ మద్య నామ సంవత్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలు కెళ్లారని, ఈ ఏడాది భూ అక్రమార్కుల వంతు అని అన్నారు. అదే విధంగా రెవెన్యూ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఈ ఏడాది మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని విధానాన్ని మెరుగుపరిచేందుకు ఆకస్మిక తనిఖీలు చేస్తామని చెప్పారు. అయితే క్షేత్ర స్థాయి సిబ్బంది కొరత కొంత మేరకు ఉందని, వార్డు సచివాలయాలు, గ్రామ సచివాలయాల్లోని అదనపు ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీని నియమించినట్లు చెప్పారు. శుక్రవారం నుండి తొమ్మిదో తేదీ వరకు 21 లక్షల 80 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. తొమ్మిదో తేదీన ఏదోకచోట పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖలోనూ చాలా మార్పులు తెస్తున్నామని చెప్పారు. నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇస్తున్నట్లు చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్లను ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. అందుకే ఈ ఏడాది భూ నామ సంవత్సరంగా తాను భావిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ ఫిర్యాదులకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపిస్తామని, అయితే చాలా అంశాలు రెవెన్యూ పరిధిలో లేనివి వస్తున్నాయని చెప్పారు. ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వివాదాలను జీరో స్థాయికి తీసుకొచ్చేలా చూస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# నాటి జగన్ పాపాలు..
# విద్యుత్ శాఖకు శాపాలు

- ఇప్పటికీ వెంటాడుతున్నాయి
- ట్రూ అప్ పేరుతో రూ.32,166 కోట్ల భారం మోపిన వైసీపీ
- విద్యుత్ కొనుగోళ్ల నియంత్రణతోనే ప్రజలపై భారం తగ్గిస్తున్నాం
- చంద్రబాబు అనుభవం, దూరదృష్టి తోనే తొలిసారి ట్రూ డౌన్
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలు విద్యుత్ శాఖను, రాష్ట్ర ప్రజలను ఇప్పటికీ వెంటాడుతున్నాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దీనికి సంబంధించి మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోకుండా... కమీషన్లకు కక్కుర్తి పడిన అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దలు అడ్డగోలు విద్యుత్ కొనుగోళ్లు చేసి, ఆ తరువాత ట్రూ అప్ పేరుతో రూ.32,166 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఆయన స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన విద్యుత్ విధ్వంస భారాలను ప్రజలు నేటికీ భరిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవం, దూరదృష్టితో ప్రజలపై భారం పడకుండా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

### 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంపు

2019 వరకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉన్న ఏపీని, వైసీపీ పాలనలో అంధకారంలోకి నెట్టేశారని విమర్శించారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే, ప్రజలకు మేలు జరిగేలా కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. దీంతో పాటు ఇంధన శాఖ పరిధిలో ఉన్న వివిధ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పూర్తి స్థాయిలో పెంచి విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టినట్లు స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేసుకుని ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తగ్గించే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. సౌర, పవన, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ వంటి వినూత్న పద్ధతులతో విద్యుత్ ఉత్పత్తిని పెంచడమే కాకుండా., బయట కొనుగోళ్లను నియంత్రించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.

### 26 ఏళ్లలో తొలిసారి ట్రూ డౌన్...

1999లో ఏపీఈఆర్‌సీ ఏర్పాటైననాటి నుంచి తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేసిన ప్రభుత్వంగా కూటమిసర్కార్ చరిత్ర సృష్టించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.32,166 కోట్ల మేర విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని పేర్కొన్నా రు. తాజాగా అదనపు ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా కూటమి ప్రభుత్వం స్వయంగా భరించేందుకు సిద్ధ మైందని తెలిపారు. విద్యుత్ కొనుగోలు చార్జీలు తగ్గించే దిశగా కసరత్తు చేస్తూ, భవిష్యత్తులో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గించేలా స్పష్టమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తూ, అదనపు భారం లేకుండా చార్జీలు తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

### రూ.4498 కోట్ల ట్రూ అప్ ఛార్జీల నుంచి ఊరట

విద్యుత్ రంగంలో సంస్కరణల్లో భాగంగా ఛార్జీలను తగ్గిస్తూ...ప్రజలపై భారం పడకుండా జాగ్రత్తలు తీసుకుంటోన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. తాజాగా ట్రూ అప్ ఛార్జీల భారాన్ని భరించేందుకు సిద్ధమయింది. విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు ఏపీఈఆర్సీకి డిస్కంలు ట్రూ అప్ ప్రతిపాదనలు పంపించాయి. డిస్కంల ప్రతిపాదనలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసింది. టూ అప్ ఛార్జీల మొత్తాన్ని తామే డిస్కంలకు చెల్లిస్తామని స్పష్టం చేస్తూ ఏపీఈఆర్సీకి కూటమి ప్రభుత్వం లేఖ రాసింది. మొత్తంగా రూ.4,497.89 కోట్ల భారాన్ని ప్రజలపై వేయకుండా భరించేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. ఎస్పీడీసీఎల్ పరిధిలో రూ.1551.69 కోట్లు, సీపీడీసీఎల్ పరిధిలో రూ.1163.05 కోట్లు, ఈపీడీసీఎల్ పరిధిలో రూ.1783.15 కోట్ల మేర భారాన్ని ప్రభుత్వం భరించనుంది. గత వైసీపీ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.32,166 కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచింది. ఈ నేపథ్యంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి ట్రూ డౌన్ అమలు చేసిన తొలి ప్రభుత్వంగా చరిత్ర సృష్టించింది. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు 13 పైసలు తగ్గించిన కూటమి ప్రభుత్వం..ఇప్పుడు తాజాగా ట్రూ అప్ ఛార్జీలను తామే భరిస్తామంటూ ముందుకు రావటంపై ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది. విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేలా కసరత్తు చేస్తూ భవిష్యత్తులో మరింతగా విద్యుత్ ఛార్జీలు తగ్గించేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది.

చైతన్యరథం

# సంస్కరణల పథం... అభివృద్ధి రథం

- గ్రామీణాంధ్రప్రదేశ్ ప్రగతి పరుగులు
- పల్లె పండగ 2.0తో గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలు
- ఐదు జిల్లాల పరిధిలో అమరజీవి జలధారలు
- మారుమూల గిరిజన గ్రామాల కోసం అడవి తల్లి బాట
- వన్యప్రాణి సంరక్షణకు హనుమాన్
- కుంకీలు, ఏఐ సాంకేతికతతో ఏనుగుల బెడదకు విముక్తి
- తన శాఖలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముద్ర

అమరావతి (చైతన్యరథం): గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందు వెళుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రజలకు అవసరమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖల్లో పలు కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయని తెలిపారు.

గ్రామీణాంధ్రప్రదేశ్ ప్రగతిని పరుగులు పెట్టిస్తూ.. కూటమి ప్రభుత్వ లక్ష్యాలను అనుగుణంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ వడివడిగా ముందుకు వెళ్తున్నారు. 2025లో తన పరిధిలోని ప్రతి శాఖపై, వాటిలోని విభాగాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపటారు. 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సృష్టించిన పవన్ కళ్యాణ్ గారు, ఫిబ్రవరి 2025 నాటికి ఆ గ్రామ సభల లక్ష్యాలు పల్లెపండగ 1.0 ద్వారా పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రోడ్లు, 22,500 మినీ గోకులాల, 15 వేలకు పైగా నీటి తొట్టెలు, లక్షకు పైగా ఫారం పాండ్స్ నిర్మించారు.

## పట్టాలెక్కిన అడవి తల్లి బాట

పోరాట యాత్రలో గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి కష్టాలు తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. డోలీ మోతల రహిత గిరిజన గ్రామాలు లక్ష్యంగా అడవి తల్లిబాట కార్యక్రమాన్ని ఏప్రిల్ 2025లో పట్టాలెక్కించారు.పీఎం జన్మన్, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 625 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అరకు నియోజకవర్గం, పెదపాడు గ్రామం ఈ బృహత్తర కార్యక్రమానికి వేదికగా నిలిచింది. అడవి తల్లి బాటతో గిరి శిఖర గ్రామాలకు రోడ్లు వచ్చాయి..

## రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలతో పల్లెపండగ 2.0

పల్లెపండగ 1.0 విజయం తాలూకు స్ఫూర్తితో అక్టోబర్ 26వ తేదీన పల్లెపండగ 2.0కి శ్రీకారం చుట్టారు. పల్లెపండగ 2.0కి రెట్టింపు నిధులతో రెట్టింపు అభివృద్ధి లక్ష్యంగా రాజోలు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ద్వారా రూ. 6,700 కోట్ల నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 53,382 అభివృద్ధి పనులను చేపట్టానున్నారు. అందులో 8,000 కి.మీ. రోడ్లు, మరో 25 వేల మినీ గోకులాలు, 58 కి.మీ. మేర మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు. పల్లెపండగ 2.0 కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సాస్కీ(రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సాయం) పథకం నుంచి రూ. 2 వేల కోట్లు నిధులు సమకూరాయి. మిగిలిన మొత్తం నాబార్డుతో పాటు మరికొన్ని సంస్థల నుంచి సమీకరించనున్నారు.

## అమరజీవి జలధారలకు జీవం

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జల జీవన్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వ సాయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరిగి జీవం పోశారు. ఆ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో మెగా వాటర్ గ్రిడ్ పథకాలను ముందుకు తీసుకువెళ్తున్నారు. చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు రూ. 7,910 కోట్లతో పనులు చేపట్టారు. అందులో జులై నెలలో మార్కాపురం వేదికగా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలోని 18 మండలాల పరిధిలో 578 గ్రామాలకు తాగునీరు అందించే రూ.1,290 కోట్ల ప్రాజెక్టుకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. డిసెంబర్ నెలలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులను పెరవలిలో ప్రారంభించారు. మొత్తం ఐదు జిల్లాల్లో ప్రారంభించిన ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తద్వారా వచ్చే 30 ఏళ్లలో కోటీ 21 లక్షల మంది దాహార్తి తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి పొట్టి శ్రీరాములు పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశారు.

## స్వచ్ఛరథాలు.. మ్యాజిక్ డ్రెయిన్లు..

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వచ్ఛరథం కాన్సెప్ట్ తీసుకువచ్చారు. వ్యర్థాలు ఇవ్వండి.. నిత్యావసర సరుకులు తీసుకోండి అంటూ జూన్ నెలలో



ప్రారంభించిన స్వచ్ఛరథాలు విజయవంతంగా నడుస్తున్నాయి. పనికి రాని ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, గాజు సీసాలు, పేపర్లు, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, అల్యూమినియం వ్యర్థాలు ఇచ్చి వాటికి సమానంగా నగదు లెక్కించి 20 రకాల నిత్యావసరాలు అందజేస్తారు. ప్రస్తుతం 7 జిల్లాల్లో 28 స్వచ్ఛరథాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. భవిష్యత్తులో వీటి సంఖ్యను మరింత పెంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో మురుగు నీటిపారుదల సమస్యకు పరిష్కారం చూపేలా మ్యాజిక్ డ్రైన్ విధానం తీసుకువచ్చారు. ఎన్టీఆర్ జిల్లా సోమవరం గ్రామంలో చేపట్టిన పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం కావడం తో రాష్ట్రమంతా అమలు చేస్తున్నారు. 126 గ్రామ పంచాయతీల్లో ఈ పనులు చేపట్టారు. 60.52 కి.మీ. మేర మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం చేస్తున్నారు.

## ఏనుగుల బెడద నివారణకు ఏఐ సాంకేతికత

చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అడవి ఏనుగుల బెడదను అరికట్టేందుకు కర్ణాటక నుంచి రాష్ట్రానికి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన పవన్ కళ్యాణ్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఓ వైపు కుంకీలకు క్యాంపులో మన రాష్ట్ర పరిస్థితులకి తగిన విధంగా శిక్షణ ఇప్పిస్తూ.. మరోవైపు ఏఐ సాంకేతికతతో కూడిన అధునాతన వ్యవస్థను అటవీశాఖకు పరిచయం చేశారు. అటు కుంకీలు కూడా ఈ ఏడాదిలో చేపట్టిన ఆపరేషన్లు విజయవంతం అయ్యాయి.

## అటవీ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం

అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అడవుల సంరక్షణ, విస్తీర్ణం పెంపుపై పవన్ దృష్టి సారించారు. వనమహోత్సవం కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించి ముందుకు తీసుకువెళు న్నారు. ఇప్పటికే నగరవనాలు ఏర్పాటు చేస్తూ గ్రీన్ కవర్ పెంపొందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తీర ప్రాంత సంరక్షణకు గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లాంటి కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 33 శాతంగా ఉన్న గ్రీన్ కవర్ ని 2047 నాటికి 50 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో ప్రణాళికలను ముందుకు తీసుకువెళ్తున్నారు. దీంతోపాటు అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడే వారిపైనా, అటవీ సంపద దోపిడికి పాల్పడే వారిపైనా ఉక్కుపాదం మోపే విధంగా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎర్రచందనం అక్రమణకు అడ్డుకట్ట వేయడంతో పాటు మన రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిపోయిన ఎర్రచందనాన్ని తిరిగి తెచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు.

## వన్యప్రాణి సంరక్షణలో కీలక అడుగు హనుమాన్

ఈ ఏడాది ద్వితీయార్ధంలో పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపుని సందర్శించిన సందర్భంలో మానవ, వన్యప్రాణి ఘర్షణలను నిలువరించడంతో పాటు గాయపడిన అటవీ జంతువుల సంరక్షణ, చికిత్స అందించడం, వాటి ప్రాణాలకు రక్షణ కల్పించడం లక్ష్యంగా ఎ.నూ.చీ.ఖ.వీ.నూ.చీ. ఖీశీబఅఎఢ్ఆశీఅకు రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టును మార్చి 3వ తేదీ ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం రోజున పట్టాలు ఎక్కించనున్నారు. సాంకేతికతను వినియోగించుకుంటూ రెస్క్యూ టీమ్స్, అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో నివశించే జన సమూహాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లనున్నారు. స్పందన, పరిహారం, పునరావాసం అనే అంశాల ఆధారంగా హనుమాన్ ముందుకు వెళ్తుంది. అటవీ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సంక్షేమ నిధికి రూ. 5 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. అటవీ సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. జూన్ నెలలో రాజమహేంద్రవరంలోని దివాన్ చెరువు వద్ద ఫారెస్ట్ అకాడమీ నూతన కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బొమ్మూరులో సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభించి విద్యార్థులు, యువతకు నూతన ఆవిష్కరణలకు అవకాశం కల్పించారు.

## ఉద్యోగుల్లో ఉత్తేజం నింపిన సంస్కరణలు

క్లస్టర్ వ్యవస్థ రద్దు ద్వారా పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించారు. అదే సమయంలో ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా పదోన్నతులు కల్పించారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి 10 వేల మందికి పైగా పదోన్నతులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా 77 డీడీఓ కార్యాలయాలు ప్రారంభించి డివిజన్ లెవల్ డెవలప్మెంట్ ఆఫీసర్ల ప్రశాంతంగా పని చేసుకునే వెసులుబాటు కల్పించారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి రికార్డు స్థాయిలో ఉద్యోగులకు శిక్షణ ఇప్పించి దేశంలో నంబర్ వన్ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపారు. అంతేకాదు ఉద్యోగులతో మాటా మంతి కార్యక్రమం నిర్వహించి క్షేత్ర స్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివ ృద్ధికి చర్యలు చేపడుతున్నారు.

## ఇచ్చిన ప్రతి హామీ అమలు

ప్రజలతో మమేకం కావడం.. ప్రజలు చెప్పే సమస్యలను మనసు పెట్టివినడం.. వాటి పరిష్కారానికి కృషిచేయడం. అవసరం అయితే సొంత నిధులు వెచ్చించి అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారు పవన్ కళ్యాణ్. క్షేత్ర స్థాయి పర్యటనల్లో తన చెంతకి వచ్చిన ప్రతి అర్జీకి రోజుల వ్యవధిలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు.

# కొత్త ఏడాదిలో మరిన్ని విజయాలు

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, మరింత శక్తిని ప్రసాదించాలని, మరిన్ని విజయాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతూ, ప్రజల జీవితాల్లో కొత్త ఏడాది మరిన్ని చిరునవ్వులు నింపాలని ఆశిస్తున్నానన్నారు. ప్రజల సంక్షేమం కోసం నేతల ప్రతి ప్రయత్నం ఫలప్రదంగా మారాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానన్నారు.

## కొత్త సంవత్సరం సందర్భంగా..

# అన్న ఎన్టీఆర్‌కు నేతల నివాళి

అమరావతి (చైతన్యరథం): నూతన సంవత్సరం సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్, పార్టీ నాయకులు ఏవి రమణ, పరుచూరి కృష్ణ, గుమ్మడి గోపాలకృష్ణ, కట్ట జనార్ధన్, గొట్టిముక్కల రామకృష్ణ రాజు, పర్చూరు ప్రసాద్, చప్పిడి రాజశేఖర్, పారా రామకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తదితరులు ఉన్నారు.



# ప్రజాభీష్టం మేరకే జిల్లాల పునర్విభజన



- కలువాయి, సైదాపురం, రాపూరు ఇక నెల్లూరులోనే
- కృష్ణపట్నం పోర్టునూ జిల్లాకే కేటాయించారు
- గూడూరు మూడు మండలాల విలీనం శుభపరిణామం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్ సిక్స్‌తో సుపరిపాలన అందిం చి సూపర్ హిట్ కొట్టామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం విలేకరు లతో మాట్లాడారు. మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. కొందరు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపచారాలను సరి చేశామని చెప్పారు. దేవాదాయ శాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. వేద విద్యను ప్రోత్సహిస్తున్నామన్నారు. 492 పురాతన ఆలయాల్లో రూ.590 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఆలయాలను ఎకో టెంపుల్ టూరిజం కేంద్రా లుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జిల్లాలో రేపటి నుంచి రెవెన్యూ సదస్సుల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులను ప్రారంభించి ప్రభుత్వ రాజ్యముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందించనున్నట్లు చెప్పారు. కృష్ణపట్నం పోర్టును తిరుపతి జిల్లాకు తరలించాలన్న గత ప్రభుత్వ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం సరిచేసి కృష్ణపట్నం పోర్టుతో పాటు వెంకటగిరి మూడు మండలాలు, గూడూరును నెల్లూరు జిల్లాలో కొనసాగించిందని చెప్పారు. ప్రజల ఆమోదం మేరకే జిల్లాల పునర్విభజన చేపట్టా మని, నెల్లూరు జిల్లాకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు ప్రపంచవ్యాప్తంగా స్టేట్స్‌మన్‌గా గుర్తింపు పొందారని, ఆయనపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. జిల్లాకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని, ఎవరూ అభివృద్ధి ని అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

- పొదిలిలో ఎస్సై అనుచిత ప్రవర్తన బాధాకరం
- బాధితుడు అవినాష్‌కు మంత్రి టీజీ భరత్ పరామర్శ
- ఎలాంటి కష్టమొచ్చినా తనను సంప్రదించాలని భరోసా



బాధితుడు అవినాష్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శిం చారు.

అమరావతి(చైతన్యరథం): ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ప్రకాశం జిల్లా పొదిలిలో ఆర్యవైశ్యుడు యాదాల అవినాష్‌ను స్థానిక ఎస్సై కొట్టిన నేపథ్యంలో బాధితుడు అవినాష్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శిం చారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఎస్సైపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎలాంటి కష్టమొచ్చినా వెంటనే తనను సంప్రదించాలని ధైర్యం చెప్పారు. ఇలాంటి సంఘటన జరగడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఇలాంటి వాటిని సహిం చదన్నారు. ఆర్యవైశ్యులకు ఇబ్బందులు లేకుండా తమ ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. వ్యాపారులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్చినట్లు గుర్తు చేశారు.

# 2026 కొత్త ఉత్సాహం నింపాలి

*- రాష్ట్ర ప్రజలకు మంత్రుల శుభాకాంక్షలు*



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి సాధిస్తోంది. పారదర్శక పాలనతో సంక్షేమం, రైతులకు ఆర్థిక భరోసా, యువ తకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత, పేదలకు సంక్షేమ మే లక్ష్యం. 2026 రాష్ట్రం స్వర్ణయుగంగా మారాలని ఆకాంక్షించారు. నిమ్మాడ గ్రామంలో కేంద్ర,రాష్ట్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

**మంత్రి ఆనం శుభాకాంక్షలు**



రాష్ట్ర ప్రజలకు, దేవాదాయ సిబ్బందికి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 ప్రతిఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాం క్షించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించారు. దేశ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్‌కు స్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. కూటమి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**నందమూరి రామకృష్ణ శుభాకాంక్షలు**



రాష్ట్ర ప్రజలకు, టీడీపీ కుటుంబసభ్యులకు నందమూరి రామ కృష్ణ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. పోయిన ఏడాది లాగానే ఈ నూతన సంవత్సరం కూడా మంచి మార్గంలో అన్ని పనులు విజయవంతంగా ముందుకుసాగాలని, మంచి ఆరోగ్యం, సుఖశాంతులతో మరింత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# చిత్తూరులో నూతన సంవత్సర వేడుకలు

- ఎంపీ దగ్గుమళ్ల కార్యాలయంలో సందడి
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గురజాల



చిత్తూరు(చైతన్యరథం): చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు నేతృత్వంలో ఎంపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కూట మి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున చిత్తూరు నగరం, లక్ష్మీ నగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయానికి క్యూ కట్టారు. దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలిపారు. వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి సాదరం గా ఆహ్వానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ పాలకమండలి అధ్యక్షులు మణి నాయుడు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, పార్టీ చిత్తూరు పార్లమెంటు మాజీ జిల్లా ప్రధాన కార్యద ర్శి కోదండ యాదవ్, టీడీపీ సీనియర్ నేతలు చంద్రప్రకాష్, కాజూరు బాలాజీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రాజేష్, యాదవ సాధికారత సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, కూటమి నాయకులు వెంకటేష్ యాదవ్, రాజశేఖర్ నాయుడు, భాస్కర్‌నాయుడు, తిరుమల, అధికారులు దగ్గుమళ్ళను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్ల వేళలా ప్రజలకు అందుబాటులోనే

- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- మంత్రి నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నెల్లూరు (చైతన్యరథం): అధికారులు, ప్రముఖుల రాకతో సందడిగా నెల్లూరులోని మంత్రి పొంగూరు నారాయణ నివాసం సందడిగా మారింది. మంత్రి నారాయణ నివాసంలో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. రాజకీయ ప్రముఖులు, అధికారులు, టీడీపీ నేతలు ఆయనకు శు భాకాంక్షలు చెప్పేందుకు పోటీపడ్డారు. ఉదయం నుంచి ఆయన నివాసానికి కార్యకర్తల రాక పెరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నేతలను మంత్రి నారాయణ ఆప్యాయంగా పలకరించారు. అభిమానుల కోరిక మేరకు కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. ప్రజలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. పలువురు ప్రముఖులు మంత్రిని పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులకు మంత్రి నారాయణ విందు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసమే తాము ఉన్నామని, అహర్నిశలు వారి శ్రేయస్సు కోసం పాటుపడతామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అన్ని వేళలా తోడుగా ఉంటామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు చిన్నకష్టం వచ్చినా పరిష్కరించి.. వారికి తోడుగా ఉంటామన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# రికార్డుస్థాయిలో శ్రీవారి లడ్డూల విక్రయం



తిరుమల (చైతన్యరథం): గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు టీటీడీ తెలిపింది. 2024లో12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 2025లో 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్టలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు టీటీడీ పేర్కొంది.

**కొండంతా జనమే**

వైకుంఠ ఏకాదశి, న్యూఇయర్ వరుస సెలవులతో తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. వైకుంఠ ద్వార దర్శనం కోసం వేలాదిగా సామాన్య భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా శుక్రవారం నుంచి సర్వదర్శనానికి తిరిగి అనుమతి ఇవ్వనున్న నేపథ్యంలో, ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు రావడంతో రద్దీ భారీగా పెరి గింది. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా తిరుమలకు భారీగా తరలి వచ్చి కలియుగ వైకుంఠనాథుడు వేంకటేశ్వరస్వా మిని దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. టీటీడీ అధికారుల అంచనాలకు మించి భక్తులు చేరుకోవడంతో, ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన క్యూ లైన్ నుంచి భక్తులను క్రమబద్ధంగా లోపలి క్యూ లైన్లలోకి అనుమతిస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ఆహారం, భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేసినట్లు అధికారులు తెలిపారు. క్యూ లైన్లలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, భక్తుల కదలికలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వైకుంఠ ద్వార దర్శనం, సర్వదర్శనం ప్రారంభం కారణంగా వచ్చే కొన్ని రోజులు తిరుమలలో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు తెలి పారు. భక్తులు సహనం పాటించాలని, అధికారుల సూచనలను పాటించి తమకు సహకరించాలని టీటీడీ అధికారులు కోరారు. భక్తుల రద్దీతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు బారులు తీరాయి. గరుడ సర్కిల్ వరకు నిలిచిపోయాయి. కొండపైకి వెళ్లే ఆర్టీసీ బస్సులు కూడా కిటకిటలాడుతున్నాయి.

# ఇసుకేస్తే రాలని జనం అంతా... కింజరాపు అభిమాన గణం

- నిమ్మాడ దారుల్లో కార్యకర్తల... అభిమానుల సందోహం
- పోటెత్తిన అభిమాన సంద్రం... పండుగ వాతావరణం
- మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు శుభాకాంక్షలు వెల్లువ



తనిమ్మాడ (చైతన్యరథం): ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నిమ్మాడ క్యాంప్ కార్యాలయం ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. అభిమానులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్‌కు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఏటా ఆనవాయితీగా ఆంగ్ల సంవత్సరం ఆరంభంలో నిమ్మాడకు తరలివచ్చి కింజరాపు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేయడం ఓ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా కింజరాపు కుటుంబ సభ్యులు వచ్చిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ, వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఏళ్ల తరబడి కింజరాపు కుటుంబంపై ప్రజల్లో నెలకొన్న అపారమైన అభిమానాన్ని ఈ సందడి మరోసారి స్పష్టంగా చాటింది. అభిమానుల భారీ రాక నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు కింజరాపు కుటుంబసభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్న అధికారులు**

వచ్చి కేంద్ర, రాష్ట్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, శాసన సభ్యులు గొండు శంకర్, గౌతు శిరీష, బెందాలం అశోక్, మామిడి గోవిందరావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వేల సంఖ్యలో వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# బుద్ధ నాగ జగదీశ్వరరావుకు వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు



అనకాపల్లి (చైతన్యరథం): అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో గురువారం ఉదయం మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి అనకాపల్లి నియోజకవర్గం నుండి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కూటమి నాయకులు కోలాహలంగా విచ్చేసి తమ ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు పుష్పగుచ్చాలతో శాలువాలతో కండువాలు స్వీట్లు పళ్ళు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు శ్రేణులు ఉద్దేశించి నాగ జగదీష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో కష్టపడి పని చేసిన నాయకులను కార్యకర్తలను గుర్తించి పదవులు ఇచ్చి గౌరవించారని, మరికొందరికి పార్టీ పదవులు కేటాయించడం జరిగిందని, మరికొందరికి ధన్యవాదములు ప్రాధాన్యత కల్పించవలసిన అవసరం ఉందని, నాటి ఎన్టీఆర్ దగ్గర నుండి నేటి చంద్రబాబు నాయకత్వంలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు కల్పన, పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతుందని నాగ జగదీష్ అన్నారు.

# మారబోతున్న ఉత్తరాంధ్ర దిశ : ఎంపీ కలిశెట్టి

విజయనగరం: (చైతన్యరథం): ఈ ఏడాది ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలవబోతోందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ఈనెల 4వ తేదీన తొలి అధ్యాయం మొదలవుతుందని పేర్కొన్నారు. విజయనగరంలో ఎంపీ కలిశెట్టి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. విశాఖపట్నంలో సాంకేతిక, ఆర్థిక ప్రగతి, భోగాపురంలో అధునాతన విమానయాన రంగ వికాసం విశ్వఖ్యాతి పొందుతోందని చెప్పుకొచ్చారు. ఉత్తరాంధ్ర దశ, దిశకు రెండు కళ్లుగా మారిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తమ ప్రాంతం రుణపడి ఉంటుందని తెలిపారు.

# కూటమి పాలనలో అద్భుత విజయాలు సాధించాం : బేబీనాయన



విజయనగరం (చైతన్యరథం): కూటమి పాలనలో ఎన్నో అద్భుత విజయాలను సాధించగలిగామని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఎంతో నష్టం జరిగిందన్నారు. ఆ నష్టాన్ని భర్తీ చేసేందుకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. పారాది నూతన వంతెనను మే ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే రోడ్లన్నీ బాగుచేశామని, మరో రూ.15 నుంచి 20 కోట్లు రోడ్ల కోసం మంజూర య్యాయన్నారు. లోచర్ల, శివడవలస ఎత్తిపోతల పథకాలకు సీఎం త్వరలో నిధులు విడుదల చేస్తారన్నారు. సువర?ముఖి నుంచి బొబ్బిలికి తాగునీటి సరఫరా పథకానికి టెండరు ప్రక్రియ పూర్తయిందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా దుష్ప్రచారానికి ఎంపీ శ్రీ భరత్ ఫుల్ స్టాప్



విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అంతర్గత రాజకీయాలపై కొద్దికాలంగా సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారానికి ఆ పార్టీ నాయకులు బుధవారం ఫుల్‌స్టాప్ పెట్టారు. విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేస్తారని, ఆయన ఉత్తర నియోజకవర్గంపై ఆసక్తి చూపుతున్నారని, అందుకే అక్కడ టీడీపీ వార్డు కమిటీల నియామకంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారని, కొద్దికాలం కిందట ప్రచారం జరిగింది. ఆ తరువాత భీమిలి నియోజకవర్గంలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారని, అక్కడ నుంచి పోటీ చేయడానికి గ్రౌండ్ సిద్ధం చేసుకుంటున్నారని మరో ప్రచారం మొదలైంది. దీనిని ఆయన తేలిగ్గా తీసి పారేసినా మీడియాలో మాత్రం కథనాలు వస్తూనే ఉన్నాయి. 2025లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు వివరించేందుకు ఎంపీ శ్రీభరత్ పాండురంగాపురంలోని తన నివాసంలో పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి గత బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో విలేకరులు దీనిపై ఎంపీ శ్రీభరత్‌ను ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో విశాఖ ఉత్తరమా, భీమిలి నియోజకవర్గమా అని అడగ్గా... దానిని ఆయన ఖండించారు. ఎంపీగా తనకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి అవసరమని, ఆ క్రమంలోనే ఆయా నియోజకవర్గాల్లో పర్యటనలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని స్పష్టంచేశారు. పార్లమెంటు వేదికగా చేసుకొని విశాఖపట్నం అభివృద్ధికి కృషి చేయాలనేది తన అజెండా అని, ఎంపీగానే రాజకీయాల్లో కొనసాగుతానని స్పష్టం చేస్తూ ఊహాగానాలకు తెరదించారు. ఆ పక్కనే కూర్చున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ... మీడియా రకరకాల కథనాలు ప్రచారం చేస్తోందని, శ్రీభరత్ వచ్చే ఎన్నికల్లో ఒకవేళ భీమిలి సీటు కోరుకుంటే తాను సంతోషంగా ఆయనకు ఇచ్చేసి, తాను ఎంపీగా పోటీ చేస్తానని వెల్లడించారు. పార్టీలో ఎంపీ, ఎమ్మెల్యేలకు మధ్య సఖ్యత లేదని, సమన్వయం లేదని కూడా కొందరు ప్రచారం చేస్తున్నారని గంటా ప్రస్తావించారు. విశాఖపట్నంలో ఒక ఎంపీ... తన నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలందరితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం, దానికి అంతా హాజరు కావడం బట్టి ఎటువంటి అంతరాలు లేవని స్పష్టమవుతుందని, దీనిని అంతా అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రం, జిల్లా ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపైనే కూటమి నాయకులంతా ఆలోచిస్తున్నామని, ఈ సమావేశంలో బీజేపీ, జనసేన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ, శ్రీనివాస్‌లను చూపించారు.

# అయ్యన్నపాత్రుడిని కలిసిన పలువురు అధికారులు



రోలుగుంట (చైతన్యరథం): నూతన సంవత్సరం సందర్భంగా శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని గురువారం పలువులు ప్రముఖులు, అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పార్లమెంట్ సభ్యుడు సి.ఎం.రమేష్ స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. టీడీపీ జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, జడ్పీటీసీ రమణమ్మతోపాటు జడ్పీ సీఈవో నారాయణమూర్తి, ఆర్డీవో వి.వి.రమణ, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు స్పీకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తలే పార్టీకి బలం, బలగం : ఎమ్మెల్యే తోయక



కురుపాం (చైతన్యరథం): టీడీపీలో కార్యకర్తల కృషి అమూల్యమని, పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నాడు ఉత్తమ కార్యకర్తల ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలను పార్టీ గుర్తించి గౌరవించిందన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యకర్త నిలబడితేనే పార్టీ నిలబడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం గానీ, పార్టీ గానీ చేపట్టే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ గొంతు వినిపించేది కేవలం కార్యకర్తలేనని ఆమె అన్నారు. కార్యకర్తలే పార్టీకి ఊపిరిగా, వారి సంక్షేమమే శ్వాసగా పనిచేసే పార్టీకి మాత్రమే మనుగడ ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం కార్యకర్తలేనని చెప్పారు. ఇకముందు కూడా ప్రజాసేవలో ముందుండి పనిచేయాలని కోరారు. మీలాంటి ఉత్తమ కార్యకర్తలు ఉండటం పార్టీకి శుభపరిణామమని అన్నారు. ఈ సందరరేగా ప్రశంస పత్రాలు అందుకున్న ఉత్తమ కార్యకర్తలు మాట్లాడుతూ, పార్టీ తమ సేవలను గుర్తించి ఇలాంటి ప్రోత్సాహం ఇవ్వడం మరిచిపోలేని సంఘటనగా భావిస్తున్నామని, ఈ గౌరవం తమలో మరింత ఉత్సాహాన్ని నింపిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## కేడీసీసీ బ్యాంకు సేవలు విస్తృతం చేస్తాం : నెట్టెం రఘురాం



జగ్గయ్యపేట (చైతన్యరథం): కేడీసీసీ బ్యాంకు సేవలు మరింత విస్తృం చేసి రైతులకు త్వరితగతిన రుణాలు అందిస్తామని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను రఘురామ్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి బలోపేతమే లక్ష్యంగా ఏర్పాటైన కేడీసీసీ బ్యాంకు పంటల ఉత్పత్తికి, సన్నకారు నీటిపారుదల, పాడి, పౌల్ట్రీ, పట్టు పెంపకం, స్వయం సహాయక బృందాలకు రుణాలు వంటి సేవలు అందిస్తుందని ఛైర్మన్ నెట్టెం తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లెల్ల సీతమ్మ, మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరైయ్యారు.

## వైద్య సేవలు మరింత విస్తృతం చేయాలి : విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకులు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే ఇంటి వద్ద పట్టణ ప్రముఖులు, ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదలకు అందించే వైద్య సేవలు మరింత విస్తృతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి రావాలన్నారు. కూటమి ప్రభుత్వం వైద్య, విద్య, రవాణా మౌలిక రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందిని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రులు సేవలు సమన్వయ అధికారి నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగశివజ్యోతి తదితరులతో కలిసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.

## రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): నూతన సంవత్సరంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అధికారులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందరరేగా స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్‌ను వివిధ శాఖల అధికారులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తోందని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఏటా అభివ ృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ ఏడాది కూడా నందివెలుగు ఆర్వోబీ నిర్మాణం, అన్ని ప్రాంతాలకు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, మొండిగేటు నిర్మాణం వంటి అభివ ృద్ధి పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు జాబ్ మేళాల ద్వారా సుమారు రెండు వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఇతర ఉపాధి అవకాశాల ద్వారా పరోక్షంగా వేల మందికి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గుంటూరు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

## ప్రజలకు లోటు లేకుండా నియోజకవర్గ అభివృద్ధి

**●కూటమి శ్రేణులు, అభిమానులతో నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): 2025లో కష్టాలు, సవాళ్లను అధిగమించి మరీ కూటమిప్రభుత్వం సూపర్ -6ను సూపర్ హిట్ చేసిందని, ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు.. చెప్పనివాటిని కూడా అమలు చేసిన ఏకైక నాయకుడు దేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు సుపరిపాలనే ధ్యేయంగా 2025లో ప్రజలకు ఎనలేని మేలు చేశారన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూటమిశ్రేణులు, ప్రజలు, అభిమానుల సమక్షంలో తన నివాసం వద్ద కోలాహాలంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.. అభిమానులు తీసుకొచ్చిన 360, 200కిలోల కేక్‌ను కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర శు భాకాంక్షలు చెప్పేందుకు వేలాదిగా వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.

**స్థానిక ఎన్నికల ఫలితాలతో రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతు కావాలి**

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పినట్టు.. కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో కొనసాగాలన్న ప్రత్తిపాటి... స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పుతో రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. గత పాలకుల అవినీతి, విధ్వంసం.. వారు చేసిన పాపాలకు ప్రతిగా నియోజకవర్గ ప్రజలు శాశ్వతంగా కూటమి పార్టీలనే ఆదరించాలని, ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి అవాక్కయ్యేలా చిలకలూరిపేటలో చిరకాలం టీడీపీ జెండానే ఎగరాలని ప్రత్తిపాటి సూచించారు.

**ప్రజలకు ఏ లోటూ లేకుండా నియోజవకర్గ అభివృద్ధి..**

చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏ లోటూ లేకుండా ప్రజలకు అభివ ృద్ధిని చేరువచేశామని, జాతీయ రహదారి బైపాస్ విస్తరణతోపాటు, కొండవీడు కోట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు ప్రత్తిపాటి చెప్పారు. అమృత్ పథకం రెండు విడతల్లో భాగంగా పట్టణాభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు.

**ఓర్పు ..సహనం.. క్రమశిక్షణతో ఉంటే పదవులు వెతుక్కుంటూ వస్తాయి..**

పదవుల కోసం కూటమిశ్రేణుల ఆదుర్దా, ఆరాట పడాల్సిన పనిలేదని, పార్టీలకోసం క్రమశిక్షణతో పనిచేస్తూ, నిత్యం ప్రజల్లో ఉండేవారిని వెతుక్కుంటూ పదవులు వస్తాయన్నారు. ఓర్పు, సహనంతో ఉన్న వారికి ఎప్పటికీ అన్యాయం జరగదన్నారు.

## చీఫ్ విప్ జీవీ నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**●జీవీని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు**



వినుకొండ (చైతన్యరథం) నూతన సంవత్సరం 2026 సందర్భంగా గురువారం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు నివాసం సందడిగా మారింది. ఉదయం వినుకొండ పట్టణంలోని శ్రీ ప్రసన్న రామలింగేశ్వర స్వామి (పాత శివాలయం)లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నివాసానికి చేరుకోగానే ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు బారులు తీరారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు వేలాధిగా తరలివచ్చి ఆయనకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. పల్నాడు జిల్లా వివిధ శాఖల అధికారులతో పాటు, వినుకొండ నియోజకవర్గ రెవిన్యూ తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, అటవీ శాఖ, వినుకొండ మునిసిపల్ శాఖ, ఎన్ఎస్పి, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ వివిధ శాఖల అధికారులతో వినుకొండ పట్టణ, రూరల్ సీఐలు, ఎస్సైలు సిబ్బంది చీఫ్ ఇప్పు జీవి ఆంజనేయులుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వినుకొండ పట్టణంలోని డాల్మిల్, ఫర్టిలైజర్స్, మెడికల్స్, కిరాణా మర్చంట్, కూరగాయల మార్కెట్, వస్త్ర వ్యాపార, వాణిజ్య వ్యాపార అసోసియేషన్ల సభ్యులందరూ చీఫ్ ప్ జీవీని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. వినుకొండ బారసోసియేషన్ న్యాయవాదులు, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు జీవిని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు వేలాది సంఖ్యలో తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

## టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



గండేపల్లి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పార్టీ అధిషా'నం ఎప్పుడూ అండగా ఉంటుందని గండేపల్లి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ జాస్తి వసంత్ అన్నారు. గండేపల్లి మండలం మురారి గ్రామంలో జాస్తి వసంత్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ.. మండలంలోని టీడీపీ కార్యకర్తల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చొరవ తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు భారీగా తరలివచ్చారు.

## టీడీపీ అభ్యున్నతికి కృషి చేస్తా : చిట్టిబాబు



గండేపల్లి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం, టీడీపీ జిల్లా కమిటీ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఈ నూతన సంవత్సరంలో పార్టీ అభ్యున్నతికి, అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు అన్నారు. గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామంలో చిట్టిబాబు నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేయనున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో మరింత బలంగా కార్యకర్తలు, పార్టీ కోసం పని చేస్తామన్నారు.

**సమాజానికి నిస్వార్థ సేవ చేయడమే నిజమైన రాజకీయం అన్నది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ నందమూరి తారక రామారావు (అన్న ఎన్టీఆర్) గారి మూల సిద్ధాంతం.**

# సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం ఉదయం గన్నవరం మండల టిడిపి ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా టిడిపి నాయకులతో కలిసి యార్లగడ్డ కేకు కోసి కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే యార్లగడ్డ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కమిటీకు గన్నవరం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం పొందిన ఏడుగురు కమిటీ సభ్యులను ఈరోజు యార్లగడ్డ సన్మానించారు. అనంతరం గన్నవరం నియోజకవర్గం నుండి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎంపిక చేసిన 50 మంది ఉత్తమ కార్యకర్తలకు గౌరవ సూచకంగా సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందరరేగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా కార్యకర్తలు ఎదురొడ్డి నిలిచి తెలుగుదేశం పార్టీని నిలబెట్టారని కొనియాడారు. గత ఎన్నికల్లో వైసీపీ మెజార్టీ వచ్చిన గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే రోజుల్లో టిడిపి మెజార్టీ సాధించేలా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు పునరుద్ఘాటించారు. నియోజవర్గంలో నాలుగు భవనాలు కట్టి పది రోడ్లు వేస్తే అభివృద్ధి అనుకోవటం భావ్యం కాదని చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే నియోజకవర్గం అభివ ృద్ధి చెందినట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అంకితభావంతో పనిచేసిన అన్ని వర్గాల నాయకులకు పార్టీ పదవుల్లో స్థానం కల్పించామని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు యార్లగడ్డ వివరించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రతినిత్యం కల్పిస్తూ పేదవారిని సైతం మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే వెంకట్రావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బుడమేరు ఆక్రమణలను తొలగించేందుకు నాయకులు, కార్యకర్తలు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. గడచిన ఏడాది కాలంలో ఎన్నో ప్రజా సమస్యల పరిష్కరించామని ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరం ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ప్రజలకు మరింత చేరువకావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా టిడిపి నాయకులు రూపొందించిన క్యాలెండర్లు డైరీలను ఎమ్మెల్యే యార్లగడ్డ ఆవిష్కరించారు.

# మదర్ సా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు




విజయవాడ (చైతన్యరథం): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మానవీయతను చాటారు. గొల్లపూడిలోని తన కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ సా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను ఆయన స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో చిన్నారులతో కలిసి దేవినేని ఉమ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై, వారికి విద్య ప్రాధాన్యతను వివరించారు. చదువు ద్వారానే భవిష్యత్తు వెలుగులు నింపుకోవచ్చని, లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని చిన్నారులను ఆయన ప్రోత్సహించారు. నూతన సంవత్సరం సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున దేవినేని ఉమను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారు అందజేసిన పుస్తకాలు, పెన్నులను మదర్ సా విద్యార్థులకు పంపిణీ చేయడం విశేషం. ఈ కార్యక్రమం విద్యార్థుల ముఖాల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడుతూ... సమాజ అభివ ృద్ధికి విద్యే పునాది అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం పిల్లల జీవితాల్లో ఆశ, ఆత్మవిశ్వాసం, విజయాలకు మార్గం వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశంసా పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అచ్చంపేట (చైతన్యరథం): కార్యకర్తలే పార్టీకి ప్రాణం... కార్యకర్తలే పార్టీకి వెన్నెముక... వారికి కష్టం లేకుండా ఏ విజయం సాధ్యం కాదని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆశలు పెట్టుకోకుండా ప్రజల కోసం పనిచేసిన కార్యకర్తలకు దక్కిన గౌరవమిదని అన్నారు. ప్రతి ఇంటికీ పార్టీ విధానాలు తీసుకెళ్లిన ఘనత కార్యకర్తలదేనని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీని వదలకుండా నిలబడిన కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో కార్యకర్తల సంక్షేమం, గుర్తింపు, గౌరవం మరింత పెంచుతామన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కుమార్... నియోజకవర్గ అభివృద్ధిలో కార్యకర్తల పాత్ర కీలకమని కలిసి మరింత ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, భవిష్యత్తులో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రేషన్ షాపుల్లో గోధుమ పిండి పంపిణీ ప్రారంభం

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా గురువారం నుంచి రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లోని కార్డుదారులకు కిలో రూ. 20కు గోధుమ పిండిని అందిస్తున్నామని ఏపీ పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ ఎండీ ఢిల్లీరావు తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 1800 టన్నుల గోధుమలను కేంద్రం ప్రభుత్వం నుంచి మన రాష్ట్రం తీసుకోలేదన్నారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి గోధుమలు తీసుకుని, వాటిని మిల్లుల ద్వారా కాకుండా పాత పద్ధతిలో (తిరగలి ద్వారా) పిండి పట్టించి కార్డుదారులకు ఇస్తున్నామని చెప్పారు. దీని వల్ల గోధుమ పిండిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో గోధుమ పిండి పంపిణీ విజయవంతమైతే తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు.

# బడుగుల సంక్షేమ నామ సంవత్సరం మొదలైంది

## ◆ సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య స్పష్టీకరణ



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలుతోపాటు బడుగుల కొరకు ఉపాధి, అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని, ఈ మేరకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 4,400 మంది ఎస్సీ కులాల లబ్ధిదారులకు 63 కోట్ల 26 లక్షల 50 వేలు విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య తెలిపారు. గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్రంలోని దాదాపు 56 ఎస్సీ ఉపకులాల కోసం, వారి జీవనోపాధి కోసం ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు సబ్సిడీతో లక్ష రూపాయల నుంచి 3 లక్షల వరకు ఉపాధి నిమిత్తం రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్యాసింజర్ ఆటోలు, ఫుట్వేర్ బిజినెస్, బేకరీ దుకాణాలు, మొబైల్ షాపులు, టిఫిన్ సెంటర్లు, ఫుడ్ స్టాల్స్, ఆర్గానిక్ ఉత్పత్తులు, బిస్కెట్ తయారీ, జీడిపప్పు వ్యాపారం, డైరీ యూనిట్లు, ఇటుక బట్టీలు వంటి 56 యూనిట్లును ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు గత ప్రభుత్వాల కాలంలో రుణాలు తీసుకొని వడ్డీ భారం మోయలేక ఇబ్బందులు పడుతున్న 11, 478 మంది ఎస్సీ కులాల లబ్ధిదారులకు వడ్డీ భారాన్ని రద్దు చేస్తూ జీవో విడుదల చేశారని తెలియజేశారు. గతంలో రాష్ట్రంలో సంక్షేమం అనే పదం వినిపించేది కాదని, సంక్షేమ బోర్డు కనిపించేదీ కాదని అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా బడుగుల పట్ల ప్రభుత్వం తన బాధ్యతను చాటుకుందని చెప్పారు. కేవలం పెదాల మీద ఎస్సీ, ఎస్టీ, బీసీ అనే పదాలను వల్లె వేయకుండా ఆచరణలో ఉపాధి అవకాశాల మెరుగు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రింది కులాల వారు రప్పా రప్పా పార్టీతో అప్రమత్తంగా ఉండాలని, కత్తులు, గొడ్డళ్లు పట్టుకొని తిరిగితే నష్టపోయేది బడుగులే అని హితవు చెప్పారు.

# రేషన్ షాపుల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకస్మిక తనిఖీలు

## ◆ పారదర్శక ప్రజా పంపిణీ వ్యవస్థకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అమరావతి రోడ్డులో ఉన్న 44వ డివిజన్‌లోని రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, కార్డుదారులకు అందుతున్న సేవలపై ఆమె సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమానంగా ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రేషన్ సరుకుల పంపిణీ జరగాలన్నదే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ఈ రేషన్ దుకాణంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, అధికారుల తనిఖీల్లో అవకతవకలు నిర్ధారణ కావడంతో అప్పటి డీలర్ లైసెన్సును రద్దు చేసి, ఈ నెల నుంచి సుజాతకి షాప్ కేటాయించామని తెలిపారు. కొత్త డీలర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ జరుగుతున్నాయని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. డీలనఖ సుజాత తమ రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి లాగిన్ వివరాలను అధికారులకు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అక్రమాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నదే తమ ఆలోచన అని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న మొత్తం 90 రేషన్ షాపుల్లోనూ ప్రజా పంపిణీ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడించారు.

# తిరుమలలో కొనసాగుతున్న వైకుంఠద్వార దర్శనాలు



తిరుమల, (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న ప్రారంభమైన వైకుంఠద్వార దర్శనాలుప్రశాంతంగా సాగుతున్నాయి. మొదటి 3 రోజులు ఈ-డిప్ దర్శన టోకెన్లు కలిగిన భక్తులను అనుమతించారు. వారిని శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల నుంచి టోకెన్లను స్కాన్ చేసి దర్శన క్యూలైన్లలోకి అనుమతించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. ఇప్పటివరకు 1,77,337 మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ-డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులను శ్రీవారి వైకుంఠ. ద్వార దర్శనానికి అనుమతించేందుకు వీలుగా అక్టోపస్ భవనం పాయింట్ నుంచి సర్వదర్శనం. క్యూలైన్లోకి అనుమతిస్తున్నారు.



# మదనపల్లెలో అంబరాన్నంటిన సంబరాలు

## జిల్లా కేంద్రంగా ప్రకటించినందుకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



మదనపల్లె, (చైతన్యరథం): మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించడంపై సంబరాలు మిన్నంటుతున్నాయి. పాలకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. చిత్తూరు బస్టాండ్ కూడలిలో వాల్మీకి విగ్రహానికి మదనపల్లె, పీలేరు ఎమ్మెల్యేలు షాజహాన్ బాషా, కిషోర్కుమారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బెంగళూరు బస్టాండ్ వద్ద నిర్వహించిన సభలో మాట్లాడారు. ఘన చరిత్ర కలిగిన మదనపల్లె జిల్లా కేంద్రం కాకుండా గత ప్రభుత్వంలో వైకాపా అడ్డుకుని సర్వనాశనం చేశారని విమర్శించారు. వారికి నైతిక విలువలుంటే మదనపల్లె వదిలి వెళ్లిపోవాలన్నారు. ఆనంతరం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

పొదిలి, (చైతన్యరథం): ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ప్రకాశం జిల్లా పొదిలిలో ఆర్యవైశ్యుడు యాదాల అవినాష్‌ను స్థానిక ఎస్సై కొట్టిన నేపథ్యంలో మంత్రి టీజీ భరత్ ..అవినాష్ తో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఎస్సైపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎలాంటి కష్టమొచ్చినా వెంటనే తనను సంప్రదించాలని బాదితుడు అవినాష్‌కు మంత్రి టీజీ చెప్పారు. ఇలాంటి సంఘటన జరగడం ఎంతో బాధాకరమని మంత్రి టీజీ ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఇలాంటి వాటిని సహించదన్నారు. ఆర్యవైశ్యులకు ఇబ్బందులు లేకుండా తమ ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. వ్యాపారులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్చినట్లు మంత్రి టీజీ భరత్ గుర్తు చేశారు.



ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గారిని ఒంగోలులో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు/ కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఒంగోలు డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి

# చిత్తూరు ఎంపీ కార్యాలయంలో ఘనంగా 2026 నూతన సంవత్సర వేడుకలు

చిత్తూరు, (చైతన్యరథం): పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు నేతృత్వంలో చిత్తూరు ఎంపీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున చిత్తూరు నగరం, లక్ష్మీ నగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయానికి క్యూ కట్టారు. తమ అభిమాన నాయకుడు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. చిత్తూరు ఎంపీ కార్యాలయానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, సాదరంగా ఆహ్వానించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రతిగా అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా... చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చూడా చైర్పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ పాలకమండలి అధ్యక్షులు మణి నాయుడు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, టిడిపి చిత్తూరు పార్లమెంటు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేతలు చంద్రప్రకాష్, కాజూరు బాలాజీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రాజేష్, యాదవ సాధికారత సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, కూటమి నాయకులు వెంకటేష్ యాదవ్, రాజశేఖర్ నాయుడు, భాస్కర్ నాయుడు, తిరుమల, అలాగే టిడిపి, బిజేపి,జనసేన,ప్రజా సంఘాల నాయకులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రజలు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును పూల మాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# దర్శిలో నూతన సంవత్సర వేడుకలు

దర్శి, (చైతన్యరథం): నూతన సంవత్సరం సందర్భంగా దర్శి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కడియాల రమేష్ .దర్శి పట్టణంలో గురువారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజానీకానుద్దేశించి దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ.. దర్శి ప్రజల హృదయాలలో నాకు సముచిత స్థానం ఇచ్చినందుకు మీ అభిమానిగా మీ అందరికీ పేరుపేరునా హ ృదయపూర్వక క ృతజ్ఞతలు



తెలియజేస్తున్నానన్నారు. దర్శిని సుందరంగా తీర్చిదిద్దే దిశగా మన అభివ ృద్ధి సాగుతుంది. ప్రతి వార్డులో రోడ్లను, డ్రైన్లను పూర్తి చేస్తున్నాం. మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా నిరంతర తాగునీటి వసతి అందించే దిశగా మనం ప్రయత్నం చేస్తున్నాం. అన్నా కాంటీన్ ను పూర్తి చేసాం, దర్శిలో డిగ్రీ కాలేజీ కి పక్కా భవనాల నిర్మాణానికి క ృషి జరుగుతుంది.

# గిద్దలూరులో వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు

గిద్దలూరు, నూతన సంవత్సర వేడుకలంటే పూలమాలలు, బొకేలు, మిఠాయిలతో హడావుడి ఉంటుంది. అయితే, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారి పిలుపు మేరకు పేద విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని ఆయన పిలుపునివ్వటంతో,, ప్రజల నుండి అదుతేమైన స్పందన లభించింది. కార్యాలయానికి వచ్చిన, కార్యకర్తల, అభిమానులు, ప్రజలు, అధికారులు, కేవలం శు భాకాంక్షలు తెలపడమే కాకుండా పెద్ద ఎత్తున నోట్ పుస్తకాలను, పెన్నులను అందజేశారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర?యం పై హర్షం వ్యక్తం చేశారు. సేకరించిన ఈ విద్యా సామగ్రిని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ.. సమాజ మార్పు చదువుతోనే సాధ్యమని, నూతన సంవత్సరంలో విద్యార్థుల భవిష్యత్తుకు చిన్నపాటి సాయం అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.




# నెట్టికంటిస్వామి సన్నిధిలో మంత్రి పయ్యావుల దంపతులు



గుంతకల్లు, (చైతన్యరథం): అనంతపురం జిల్లా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గురువారం ఉదయం మంత్రికి ఆలయ ఈవో విజయరాజు, వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఆలయంలో స్వామివారికి పూజ సామగ్రిని సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు వారికి స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తెదేపా నాయకులు. ఆలయాధికారులు ఉన్నారు.



పెనుగొండ నియోజకవర్గం పెనుగొండ పట్టణంలోని మడకశిర రోడ్డు నందు గల పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన,6,50,743. రూపాయలను,(13)మందికి చెక్కులను అందజేసిన హిందూపురం పార్లమెంటు సభ్యుడు పార్థసారథి

# చెరువులు నింపడానికి తక్షణ చర్యలు

## ఇరిగేషన్ అధికారులతో సమీక్షలో మంత్రి సవిత ఆదేశం



పెనుకొండ, (చైతన్యరథం): ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సవిత శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత గారు ఇరిగేషన్ రాజు స్వరూప్, ఇంజనీర్లు మురళి, శ్రీనివాస్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గంలో మిగిలిన చెరువులు, తక్షణమే నీరు నింపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పరిగి చెరువు అంశంపై చర్చించారు.కొగిర,చాలకురు పెనుకొండ చెరువులకు ఫీడర్ చానల్ ఏర్పాటు గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం గురించి చర్చించారు.రాబోయే వేసవిలో తాగునీరు, సాగునీటి కొరత లేకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## పాల్గొన్న ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ




ఒంగోలు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ఎర్రగొండపాలెం, దర్శి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, ఒంగోలు, కొండపి, కందుకూరు, సంతనూతలపాడు, చీరాల నియోజకవర్గాల నుండి టీడీపీ కూటమి శ్రేణులు, శ్రేయోభిలాషులు, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ అధికారులు మరియు జిల్లా అధికారులు అందరూ జిల్లా పార్టీ కార్యాలయానికి వచ్చి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివ ృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో భగవంతుడు ప్రతిఒక్కరికి సుఖ సంతోషాలను ప్రసాదించాలని కోరుకుంటూ, ఈ రోజున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుటకు వచ్చిన టీడీపీ కూటమి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో చెరువులకు చేరిన నీరు

## సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే బాలకృష్ణకు, అభిషేకాలు నిర్వహించిన కూటమి నేతలు

హిందూపురం, (చైతన్యరథం): హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలక ృష్ణ ప్రత్యేక చొరవతో కిరికేర చెరువులో నీరు నిండి సుగురు చెరువులోకి ప్రవహిస్తున్న సందర్భంగా, కిరికేర చెరువు వద్ద మరువ పారుతున్న సందర్భంగా గంగ పూజ చేయడం జరిగింది, రైతులు, గ్రామ ప్రజలు నందమూరి బాలకృష్ణకు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేసారు, ఈ కార్యక్రమంలో హిందూపురం మండలం టీడీపీ కన్వినర్ రాము, ఎంపీటీసీలు అంజి, ఆంజనేయులు, ప్రకాష్, రామక ృష?, రామగిరి సూరి, మూర్తి, గోపాల్,సుధాకర్ రెడ్డి, ఆచారి, సమర, శివ, ఆది, జయరాం మరియు రైతులు, ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.





తూర్పు నాయుడుపాలెంలో రాష్ట్ర సంగీత సాంఘిక సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఒంగోల్ డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి

# కొత్త ఆశలతో కొత్త ప్రపంచంలోకి...

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ... కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి. సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి. సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలని.. మరింత బలమైన, సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. 2028 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం. శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నా'నని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. 'ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా.. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నా'నని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# శ్రీరాముడి సుగుణాల స్ఫూర్తికి ప్రతీక ఆపరేషన్ సిందూర్

## బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టాపన ద్వితీయ వార్షికోత్సవంలో రక్షణమంత్రి రాజనాథ్ సింగ్ వెల్లడి



అయోధ్య భౌగోళికంగానూ, అది కొనసాగిన సుదీర్ఘకాలం ప్రకారం చూసినా అయోధ్య రామ జన్మభూమి ఉద్యమం ప్రపంచంలోనే అత్యంత భారీ ఉద్యమమని రక్షణ మంత్రి రాజనాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఈ ఉద్యమం గొప్ప ఇతివృత్తంతో ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసిందని తెలిపారు. శ్రీరాముని ఆదర్శాలకు అనుగుణంగానే ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టిందని వివరించారు. అయోధ్య ఆలయంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టాపన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాజనాథ్ బుధవారం ప్రసంగించారు. అంతకుముందు అక్కడి ప్రాంగణంలోని అన్నపూర్ణ ఆలయం వద్ద పతాకాన్ని ఎగురవేశారు. వివిధ పూజా క్రతువుల్లో పాల్గొన్నారు.విదేశీ దండయాత్రలు ఎన్ని జరిగినా సనాతన సంప్రదాయాలను సంరక్షించుకుంటూ వచ్చామని తెలిపారు. ఈ దేశ నాగరికత చెక్కుచెదరక నిరంతరంగా కొనసాగుతుందన్న సందేశాన్ని రామాలయంపై ఎగురుతున్న కాషాయ పతాకం ఇస్తోందన్నారు. సకల సుగుణాల శ్రీరాముడు అవసరమైనప్పుడు దుష్ట సంహారానికీ వెనుకాడలేదని వివరించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ భారత సైన్యం అదే స్ఫూర్తితో వ్యవహరించిందని రక్షణ మంత్రి వెల్లడించారు. ఉగ్రవాదులకు, వారి మద్దతుదారులకు గుణపాఠం నేర్పేందుకే సైన్యం అత్యంత నియంత్రణతో.. కచ్చితత్వంతో ఆయుధాలను ప్రయోగించిందని తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా కార్యక్రమంలో ప్రసంగించారు. బాలరాముడి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం దేశ ప్రజలకు అభినందనలు తెలిపారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం ఐదు శతాబ్దాల స్వప్నమని, రెండేళ్ల క్రితం ఆ కల సాకారమైందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసిన సందేశాల్లో పేర్కొన్నారు. దేశప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన 2024 జనవరి 22న (పుష్య మాసం శుక్లపక్ష ద్వాదశి నాడు) జరిగింది. 2025లో అదే తిథి డిసెంబరు 31న రావడంతో ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలను బుధవారం ప్రారంభించారు. ఫిబ్రవరి వరకు ఇవి కొనసాగుతాయి.



# మద్యం సేవించి విమానం నడిపేందుకు సిద్ధమైన పైలట్

## అడ్డుకుని అదుపులోకి తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వెల్లడి

విమానం ఎక్కుతుండగా మద్యం వాసన రావడంతో ఎయిరిండియా పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. కెనడాలోని వాంకోవర్ ఎయిర్పోర్ట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. పైలట్ నుంచి మద్యం వాసన వస్తోందని గమనించిన విమానాశ్రయ సిబ్బంది ఒకరు కెనడా అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే అతనికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా.. అందులో విఫలమయ్యాడు. దాంతో వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ పైలట్ వాంకోవర్ నుంచిఢిల్లీకి వెళ్లాల్సిన విమానాన్ని నడపాల్సి ఉంది. ఈ ఘటనతో అదికాస్త ఆలస్యమైంది. డిసెంబర్ 23న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా.. దీనిపై దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా స్పందించింది. విధి నిర్వహణకు తగిన అర్హతపై ఆందోళన వ్యక్తంచేసిన కెనడా అధికారులు తర్వాత తమ పైలట్ను అదుపులోకి తీసుకున్నారని పేర్కొంది. భద్రతా ప్రొటోకాల్‌ను పరిగణనలోకి తీసుకొని వేరే పైలట్‌కు బాధ్యతలు అప్పగించామని తెలిపింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని చెప్పారు. నిబంధనల ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోమని స్పష్టం చేసింది.

# నరేగా రద్దు చేసి పేదల పొట్టకొట్టారు

## కమలదళంపై విరుచుకుపడిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే



భాజపా పాలనలో 2025లో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు. బెంగళూరులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మరోవైపు-2025కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ కమలదళంపై (ఎక్స్)లో ఖర్గే విమర్శలతో విరుచుకుపడ్డారు. ఉపాధి హామీ. ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ, అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను తన సుదీర్ఘ పోస్టులో ప్రస్తావించారు. ఎంజీనరేగాను రద్దు చేయడం ద్వారా కోట్ల మంది పేదల జీవనాధారాన్ని ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. సరైన సన్నాహాలు లేకుండా, బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎన్నికల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియతో కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం తలెత్తిందని విమర్శించారు.

### స్పష్టమైన సంస్కరణల ఫలితం: భాజపా

ఖర్గే విమర్శలపై భాజపా దీటుగా స్పందించింది. మోదీ సర్కారు చేపట్టిన స్పష్టమైన సంస్కరణల ఫలితంగానే భారత్ ప్రపంచంలోకెల్లా నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు.



# అందుబాటులోకి వందేభారత్ స్లీపర్ రైళ్లు

## తొలి రైలు కోల్కతా, గువాహటిల మధ్య, వెల్లడించిన రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్

సుదూర ప్రయాణాలు చేసే రైలు ప్రయాణికులకు శుభవార్త. త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. దీనికి సంబంధించి రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. తొలి రైలు కోల్కతా, గువాహటిల మధ్య అందుబాటులోకి రానుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. పశ్చిమబెంగాల్, అస్సాం మధ్య నడిచే ఈ రైల్లోని టికెట్ ధరలు, విమాన టికెట్ ధరల కంటే తక్కువే ఉంటాయని చెప్పారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయే 15, 20 రోజుల్లో ఈ రైలు అందుబాటులోకి రానుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు. జనవరి 18-19 తేదీల్లో ఈ ప్రారంభోత్సవం ఉండొచ్చని పేర్కొన్నారు. రైలు ప్రారంభోత్సవం గురించి ప్రధాని మోదీకి తెలియజేశామని చెప్పారు. రాబోయే 2, 3 రోజుల్లో ప్రారంభోత్సవ తేదీ వివరాలను ప్రకటిస్తానని తెలిపారు. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణానికి రూ.6 వేలు నుంచి 8 వేలు ఖర్చవుతోందని వైష్ణవ్ అన్నారు. వందేభారత్ స్లీపర్లో 3 ఏసీలో టికెట్ ధర (ఆహారంతో కలిపి) సుమారు రూ.2,300, 2ఏసీ ధర సుమారు రూ.3 వేలు, 1ఏసీ ధర సుమారు రూ.3,600 ఉండొచ్చని తెలిపారు. మధ్యతరగతిని దృష్టిలో పెట్టుకొని, టికెట్ ధరలు నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాదిలో అస్సాం, పశ్చిమ బెంగాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలను నిర్వహించగా ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్ళ నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్లో ఉంచినా, గరిష్ట వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 బోగీలు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు. అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, ఆధునిక మరుగుదొడ్లు, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి.

# న్యూఇయర్ వేళ విషాదం

- స్విట్జర్లాండ్ బార్‌లో భారీ పేలుడు
- 40 మంది వరకూ మృతి

స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన క్రాన్స్ - మోంటానాలో న్యూ ఇయర్ వేడుకుల వేళ ఒక భారీ పేలుడు ఘటన విషాదం నింపింది. క్రాన్స్ -మోంటాలోని పర్యాటకులకు ఎంతో ఇష్టమైన 'లే కాన్ స్టేలేషన్' అనే బార్‌లో గురువారం తెల్లవారు జామున సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఈ దురెటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అందరూ నూతన సంవత్సరం వేడుకల్లో మునిగిపోయి ఉండగా, ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో బార్‌లో సుమార్ 100 మంది వరకు ఉన్నట్లు సమాచారం. హఠాత్తుగా బాంబ్ పేలుడు సంభవించడంతో జనాలు చెల్లాచెదురయ్యారు. భయంతో ఉరుకులు పరుగులు



పెట్టారు. ఈ ఘటనలో 40 మంది వరకూ మృతి చెందినట్లు సమాచారం. డజన్ల కొద్ది జనాలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చాలా మందికి తీవ్రమైన కాలిన గాయాలయ్యాయి. క్షతగాత్రులను తరలించడానికి హెలికాప్టర్లు, భారీ సంఖ్యల్లో అంబులెన్స్‌లు వినియోగించి సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. పేలుడుకి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, టపాసులు, ఫైర్ వర్క్స్ వల్ల జరిగిందా, గ్యాస్ లీకేజి వల్ల జరిగిందా? లేదా ఉగ్ర కోణం ఉందా అన్న విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎంత మంది వరకూ మృతిచెంది ఉంటారో స్పష్టంగా తెలియరాలేదు. ప్రభుత్వం కూడా అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.



## దక్షిణకొరియాలో 4 వేల స్కూళ్లు మూత

- చేరికలు లేకపోవడంతో బడులకు తాళాలు

సియోల్: ఖాళీ బల్లలు, విద్యార్థులు లేని క్లాసు రూములు.. దక్షిణ కొరియాలోని చాలా ప్రావిన్సుల్లో పాఠశాలల్లో ఇవే కనిపిస్తున్నాయి. దేశంలో ఇప్పటి వరకు 4 వేలకు పైగా పాఠశాలలు మూతబడ్డాయి. గత కొంతకాలంగా చేరికలు లేకపోవడంతో వాటిని మూసివేసినట్లు అధికార డెమొక్రాటిక్ పార్టీకి చెందిన చట్ట సభ్యుడు జిన్ సున్ మీ వెల్లడించారు. విద్యా మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. 4,008 ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలు మూత బడ్డాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలే 3,674 ఉన్నాయి. 2025 విద్యా సంవత్సరంలో 2,232 టీచర్ పోస్టులు కూడా తగ్గించేసినట్లు దక్షిణ కొరియా విద్యా మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పాఠశాలలు మూత బడటానికి జననాల రేటు భారీగా తగ్గిపోవడమే ప్రధాన కారణం అని భావిస్తున్నారు. అలాగే రాజధాని ప్రాంతం కంటే ప్రావిన్సుల్లో ఎక్కువ బడులు మూత బడటానికి పట్టణీకరణ కూడా ఓ కారణంగా అంచనా వేస్తున్నారు.



## రీల్స్ కోసం నిప్పెట్టుకున్నాడు!

సోషల్ మీడియా వైరల్ అయ్యేందుకు కొందరు ప్రాణాంతక సాహసాలు చేస్తున్నారు. అటువంటి వీడియో ఒకటి బయటకు వచ్చింది. ఒక వ్యక్తి తన శరీరం మొత్తాన్ని గడ్డితో చుట్టుకుని బైక్‌పై వెళుతున్నాడు. బైక్ హ్యాండిల్ బార్లకు రెండు కుండలను కట్టాడు. అలాగే వెనకాల కూడా ఓ కుండ పెట్టాడు. ఆ నాలుగు కుండల్లోనూ నిప్పు వెలిగించాడు. తలపై పెట్టుకున్న డబ్బాలో కూడా నిప్పు వెలిగించి మంటలతో బైక్ మీద వేగంగా వెళుతున్న వీడియో ఒకటి బయటకొచ్చింది. రీల్స్ కోసం ఇటువంటి సాహసాలు కూడా చేస్తారా అంటూ  నెట్టిజన్లు ఆశ్చర్యపోతున్నారు.

## బంగ్లాలో హిందువులపై ఆగని అరాచకాలు

- నెలలోనే నలుగురిపై దమనకాండ

బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హొసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే



40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు. ఈ మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## బంగ్లా మాజీ ప్రధాని తనయుడికి మోదీ లేఖ

- జియా కుమారుడికి అందజేసిన జైశంకర్



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా 2026 డిసెంబర్ 30న కన్నుమూశారు. ఆమె అంత్యక్రియలు లక్షలాది మంది అశ్రు నయనాల మధ్య బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా భారత్ పొరుగు దేశం పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకుంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు తారీఖ్ రెహమాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సంతాప లేఖ రాశారు. ఈ లేఖను భారత విదేశాంగ మంత్రి  ఎస్.జైశంకర్ ద్వారా అందజేశారు. ఢాకా చేరుకున్న జైశంకర్ స్వయంగా ప్రధాని సంతాప లేఖను తారీఖ్ రెహ్మాన్‌కు అందజేశారు. మోదీ లేఖలో.. 'ఖలీదా జియా మరణం బంగ్లాదేశ్ ప్రజలకు తీరని లోటు. ఆమె దార్శనికత, విలువలు భారత్ - బంగ్లా భాగస్వామ్యాన్ని ముందుకు నడిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 2015లో ఢాకా పర్యటనలో ఖలీదాతో జరిగిన సమావేశం, చర్చలను ఎప్పటికీ మర్చి పోలేను. ఆమె గొప్ప సంకల్పం, ధృడ నిశ్చయం కలిగిన నాయకురాలు, బంగ్లాదేశ్ మొదటి మహిళా ప్రధానమంత్రిగా ఘనత పొందారు. ఇరుదేశా సంబంధాల బలోపేతానికి ఎంతో కృషి చేశారు' అని తన రాశారు. ఒక విపక్ష నేత కుటుంబానికి భారత్ ఇచ్చిన గౌరవం, మర్యాద ఎంతో గొప్పగా ఉందని అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో చర్చించుకుంటున్నారు.

# పాముకు గోరుముద్దలు తినిపిస్తే కాటువేసింది..

పాముకు పాలు పోసి ప్రేమగా పెంచినా.. ప్రాణంగా చూసుకున్నా అది విషమే కక్కుతుంది. అది దాని సహజ స్వభావం. మనం ఓనర్లమని.. పెంచుకుంటున్నామని దానికి తెలీదు. కొంచెం కోపం వచ్చినా దాని సహజ బుద్ధి చూపిస్తుంది. తన పదునైన కోరలను మన శరీరంలోకి దింపి ప్రాణం తీసే విషాన్ని మన శరీరంలోకి ఎక్కించేస్తుంది. విషం రక్తంలో కలిసిన తర్వాత చేసేదీ ఏమీ ఉండదు. అదృష్టం బాగుంటే బతికి బయటపడ్డమో.. లేదంటే పాడె ఎక్కటమో జరుగుతుంది. అత్యంత అరుదైన సందర్భాల్లో పాము కాటు వేసిన భాగాన్ని కోల్పోవల్సి వస్తుంది. తాజాగా, చైనాకు చెందిన ఓ వ్యక్తికి ఇలానే జరిగింది. పెంపుడు పాము కాటు వేయటం వల్ల తన బొటన వేలిని కోల్పోయాడు. ఆరోగ్యం బాగోలేని పాముకు గోరు ముద్దలు తినిపించటంతో అతడికి ఈ పరిస్థితి వచ్చింది. బీజింగ్‌కు చెందిన హాంగ్ అనే వ్యక్తి ఓ విషపు పామును పెంచుకుంటూ ఉన్నాడు. అది కొంత అనారోగ్యానికి గురైంది. ఏది పెట్టినా తినలేకపోతూ ఉంది. ఇది గమనించిన హాంగ్ తల్లడిల్లిపోయాడు. దాని ప్రాణాలు రక్షించడానికి స్వయంగా తనే గోరు ముద్దలు తినిపించాలని డిసైడ్ అయ్యాడు. దానికి ఆహారం తినిపిస్తున్న సమయంలో ఠక్కున కాటేసింది. పెద్ద



ఎత్తున విషం అతడి బొటన వేలులోకి వెళ్లింది. హాంగ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆస్పత్రికి వెళ్లాడు. అప్పటికే పరిస్థితి చెయ్యి దాటిపో యింది. విషం కారణంగా అతడి బొటన వేలు దెబ్బతిం ది. నెక్రోసిస్ అనే పరిస్థితి ఏర్పడింది. హాంగ్ బొటన వేలును పరీక్షించిన వైద్యులు చేతులెత్తేశారు. వేలు తీసేస్తే గానీ లాభం లేదని అన్నారు. దీంతో అతడు తన బొటన వేలును తీసేయించు కున్నాడు. హాంగ్‌కు చిన్నప్పటి నుంచి పాములు పెంచుకోవటం అంటే సరదా. అది కూడా లాంగ్ నోస్డ్ పామును పెంచుకోవాలని అనుకునేవాడు. ఆ సరదానే అతడి వేలు పోయేలా చేసింది. ఇప్పుడు అతడు ఎంతో బాధపడుతూ ఉన్నాడు.

# కోహ్లి పోస్ట్..
# గంటలోనే 40 లక్షల లైక్‌లు

కొత్త సంవత్సరం సందర్భంగా భారత్ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి.. తన భార్య అనుష్క శర్మతో ఉన్న ఫొటోను జోడించి.. ప్రత్యేక పోస్ట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ పోస్ట్‌కు గంటలోపే 40 లక్షలకు పైగా లైకులు రావటం విశేషం. వ్యక్తిగత జీవితానికి సంబంధించి కోహ్లి గతేడాది సెప్టెంబరులో చివరగా ఓ ఫొటో షేర్ చేశాడు. తాజాగా న్యూ ఇయర్ సందర్భంగా మరోసారి సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాడు. 'నా జీవితపు వెలుగైన, నా సతీమణి అనుష్క శర్మతో కలిసి 2026లోకి అడుగుపెడుతున్నాను' అని అనుష్క శర్మను ప్రశంసిస్తూ.. కోహ్లి ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌కు గంటలోపే దాదాపు నాలుగు మిలియన్ల లైక్‌లు వచ్చాయి. ప్రస్తుతం పది మిలియన్లకు పైగా వ్యూస్‌తో దూసుకుపోతూ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. విజయ్ హజారే ట్రోఫీ, భారత్ వర్సెస్ న్యూజిలాండ్ వన్డే సిరీస్‌తో తిరిగి మైదానంలోకి అడుగుపెట్టే ముందు.. కోహ్లి ప్రస్తుతం తన



కుటుంబంతో సమయాన్ని గడుపుతున్నాడు.

ఇక, కోహ్లి క్రికెట్ విషయానికి వస్తే.. అంతర్జాతీయ క్రికెట్‌లో 28,000 పరుగులు పూర్తి చేయడానికి 25 పరుగులు చేయాలి. 25 పరుగులు పూర్తి చేస్తే.. 28,000 పరుగుల మైలురాయిని సాధించిన అత్యంత వేగవంతమైన క్రికెటర్‌గా కోహ్లి నిలుస్తాడు. భారత దిగ్గజం సచిన్, శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కర తర్వాత ఈ ఘనత సాధించిన మూడో బ్యాటర్‌గా కోహ్లి నిలవనున్నాడు. సచిన్ 644 ఇన్నింగ్స్‌ల్లో, సంగక్కర తన 666వ ఇన్నింగ్స్‌లో 28 వేల పరుగులు సాధించగా.. కోహ్లి కేవలం 623 ఇన్నింగ్స్‌లలోనే 27,975 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లోనే కింగ్ కోహ్లి ఈ మైలురాయిని చేరుకుంటాడని క్రికెట్ ప్రియులు భావిస్తున్నారు. విజయ్ హజారే టోర్నీలో ఢిల్లీ తరఫున ఆడిన తొలి రెండు మ్యాచ్‌లలో కోహ్లి మంచి ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా 131, 77 పరుగులతో సూపర్ ఫామ్ కొనసాగించాడు. ఈ క్రమంలో అతను లిస్ట్-ఏ క్రికెట్‌లో వేగంగా 16,000 పరుగులు పూర్తిచేసిన ఆటగాడిగా నిలిచాడు. తన 330వ ఇన్నింగ్స్‌లోనే ఈ మైలురాయిని చేరుకుని, 391 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించిన దిగ్గజ సచిన్ టెండూల్కర్‌ను అధిగమించాడు.

# అతడు కూడా సెంచరీ చేస్తే బాగుండేది..

తనతో పాటు తన సోదరుడు కూడా సెంచరీ చేసిఉంటే బాగుండేదని సర్ఫరాజ్ ఖాన్ అన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా జైపుర్ వేదికగా బుధవారం ముంబయి, గోవా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ముంబయి మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 444 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గోవా జట్టు 9 వికెట్లు కోల్పోయి 357 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ముంబయి 87 పరుగుల తేడాతో విజయం సాధించింది.



ముంబయి ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ ఖాన్ అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. కేవలం 56 బంతుల్లోనే శతకం బాదాడు. చివరికి 157 (75 బంతుల్లో, 9 ఫోర్లు, 14 సిక్స్ లు) పరుగులకు ఔటయ్యాడు. తనను టీమిండియాకు ఎంపిక చేసే విషయంలో సెలక్టర్లపై ఈ శతకంతో అతడు ఒకరకంగా ఒత్తిడి పెంచినట్లుగానే భావిస్తున్నారు. అయితే తాను చక్కటి ఇన్నింగ్స్ ఆడినప్పటికీ తనకు ఓ వెలితి ఉందని ఓ ఆంగ్ల పత్రికతో సర్ఫరాజ్ అన్నాడు. ఈ మ్యాచ్లో అతడి సోదరుడు ముషీర్ ఖాన్ హాఫ్ సెంచరీ (60: 66 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్సులు) సాధించాడు. అయితే అతడు కూడా సెంచరీ చేస్తే బాగుండేదని అభిప్రాయపడ్డాడు. నేను క్రీజులోకి వచ్చే సమయానికే ముషీర్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అతడు మొదట అర్ధశతకానికి చేరుకున్నాడు. అయితే మేం ఇద్దరం ఒకే మ్యాచ్లో సెంచరీ చేయాలనే కల తీరటం లేదు. రంజీ ట్రోఫీలోనూ ఇద్దరం హాఫ్ సెంచరీలు చేసి ఔటైపోయాం. ఈ మ్యాచ్లోనైనా ఆ కల నెరవేరుతుందనుకుంటే.. అది సాధ్యం కాలేదని సర్ఫరాజ్ ఖాన్ అన్నాడు.

**విస్మరించటం బాధాకరం: వెంగ్ సర్కార్**

సర్ఫరాజ్ ఖాన్‌కు మూడు ఫార్మాట్లలో ఆడే సత్తా ఉందని, అతడిని జాతీయ జట్టులోకి తీసుకోకపోవడం బాధాకరమని భారత జట్టు మాజీ కెప్టెన్ దిలీప్ వెంగ్‌సర్కార్ అన్నాడు. సర్ఫరాజ్ ఇటీవల దేశవాళీ క్రికెట్లో నిలకడగా రాణిస్తున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మెరిసిన అతను ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలోనూ అదరగొడుతున్నాడు. ఇటీవల గోవాపై 75 బంతుల్లోనే 157 పరుగులు చేశాడు. ఇందులో 9 ఫోర్లు, 14 సిక్సులున్నాయి. ఈ నేపథ్యంలో సర్ఫరాజ్‌ను జాతీయ జట్టులోకి తీసుకోవాలని అభిమానులు, పలువురు మాజీలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై వెంగ్‌సర్కార్ స్పందిస్తూ.. అవకాశం వచ్చినప్పుడల్లా సర్ఫరాజ్ ఖాన్ నిలకడగా రాణిస్తున్నా టీమిండియాకు ఏ ఫార్మాట్లోనూ ఎందుకు ఎంపిక చేయడం లేదో తనకు అర్థం కావడం లేదన్నాడు.. ధర్మశాలలో ఇంగ్లాండ్‌పై దేవత్ పడిక్కల్‌తో కలిసి సర్ఫరాజ్ బ్యాటింగ్ చేయడం చూశాను. వారు చాలా అద్భుతంగా బ్యాటింగ్ చేసి కీలకమైన భాగస్వామ్యం నెలకొల్పి జట్టు విజయానికి తోడ్పడ్డారు. స్వదేశంలో ఇంగ్లాండ్ తో జరిగిన టెస్టు సిరీస్ తర్వాత అతనికి మళ్లీ టెస్టులు ఆడే అవకాశం రాలేదు. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ఎంపిక చేసినప్పటికీ ఒక్క మ్యాచ్లోనూ తుది జట్టులోకి తీసుకోలేదు. సర్ఫరాజ్‌కు మూడు ఫార్మాట్లలో ఆడే సత్తా ఉంది. అలాంటి ప్రతిభావంతుడిని విస్మరిస్తున్నారు. ఇది బాధాకరమని దిలీప్ వెంగ్సర్కార్ అన్నాడు.

## ఉజ్జయిని ఆలయంలో స్మృతి మంధాన

భారత మహిళల క్రికెట్ జట్టు ఓపెనర్ స్మృతి మంధాన తన సహచరులైన షెఫాలీ వర్మ, రేణుకాసింగ్ ఠాకూర్, స్నేహ్ రాణా, రాధా యాదవ్, అరుధంతిరెడ్డి తదితరులతో కలిసి ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ దేవాలయాన్ని సందర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అలాగే భస్మ హారతికి హాజరయ్యారు.



భారత మహిళల జట్టు తాజాగా శ్రీలంకతో జరిగిన అయిదు టీ20ల సిరీస్ ను క్లీన్స్వీప్ చేసిన విషయం తెలిసిందే. తిరువనంతపురం వేదికగా జరిగిన చివరి టీ20లో టీమిండియా 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. టీ20ల్లో ఓ జట్టు ఇలా 5-0 తేడాతో సిరీస్ గెలవడం ఇది కేవలం మూడోసారి మాత్రమే. ఇంతకుముందు 2019లో వెస్టిండీస్, 2024లో బంగ్లాదేశ్ ఈ ఫీట్ సాధించాయి.

స్వదేశంలో ఫైనల్ లో దక్షిణాఫ్రికాను ఓడించి, వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకున్న తర్వాత టీమిండియా లంకతో టీ20 సిరీస్ ను గెలుచుకొని రికార్డ్ సృష్టించింది. భారత జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలో, మేలో ఇంగ్లాండ్ లో పర్యటించనుంది. తర్వాత ఇంగ్లాండ్ వేదికగా.. జూన్ 12 నుంచి జులై 5 వరకు టీ20 వరల్డ్ కప్ 2026 జరగనుంది. ఇప్పటికే వన్డే వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకున్న టీమిండియా పొట్టి కప్‌ను కూడా కైవసం చేసుకోవాలని చూస్తోంది.

## బండి కాదు మొండి..

బండి కాదు మొండి ఇది.. అంటూ ఆస్ట్రేలియా క్రికెటర్లు కారును తోయాల్సివచ్చింది. బిగ్‌బాష్ లీగ్‌లో భాగంగా పెర్త్ స్కార్చర్స్ తరఫున సిడ్నీ థండర్స్‌తో ఆస్ట్రేలియా క్రికెటర్లు అస్టన్ అగర్, అరోన్ హర్డీ తలపడ్డారు. అంతకుముందు వీరిద్దరూ తమ స్కార్చర్చ్ సహచరులు లారీ ఇవాన్స్, మహలి బియర్డ్‌మన్‌తో కలిసి మైదానానికి చేరుకునే క్రమంలో వారు ప్రయాణిస్తున్న ఉబర్ కారు సడెన్‌గా రోడ్డుపై ఆగిపోయింది. దీంతో మ్యాచ్‌కి టైమ్ అవుతుండటంతో వారే కారును తోసుకుంటూ రోడ్డు పక్కకు నెట్టాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



సిడ్నీ థండర్‌తో జరిగిన మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు, మ్యాచ్ ప్రసార సమయంలో హాట్ టాపిక్ అయింది. 'మా వీక్షకుల్లో ఒకరు మాకు సందేశం పంపారు. మీరు ఈ రోజు చాలా విచిత్రమైన పరిస్థితుల్లో మైదానంలోకి వచ్చారని పేర్కొన్నారు. ఇది నిజమేనా అంటూ కామెంటేటర్లు.. లారీ ఎవాన్స్‌ను సరదాగా అడిగారు. తన ఇయర్‌పీస్‌ను కనెక్ట్ చేసి ఫీల్డింగ్ చేస్తున్న ఎవాన్స్ పలు విషయాలను వెల్లడించాడు. మ్యాచ్ కు హాజరయ్యేందుకు తాము ఉబర్ తీసుకున్నామని, కానీ దురదృష్టవశాత్తూ అది సడెన్ గా అగిపోయి.. ముందుకు వెళ్లలేదన్నాడు. దీంతో తామే స్వయంగా ఆ కారును రోడ్డు పక్కకు నెట్టాల్సి వచ్చిందని అతడు చెప్పుకొచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది.




టీ 20 వరల్డ్ కప్..

## ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ సారథ్యం

ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్న టీ 20 వరల్డ్‌కప్ కోసం తాజాగా మిచెల్ మార్ష్ సారథ్యంలో.. 15 మంది సభ్యులతో కూడిన తమ జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. దీనికి సంబంధించి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. వెన్నెముక గాయం నుంచి కోలుకుంటున్న పాట్ కమిన్స్, అడిలైడ్‌లో జరిగిన మూడో యాషెస్ టెస్ట్‌లో మాత్రమే ఆడాడు. అతడికి ఈనెల చివర్లో స్కాన్ నిర్వహించనున్నారు. దాని ఫలితం ఆధారంగా టీ 20 వరల్డ్‌కప్ తుది జట్టులో అతడు భాగమవుతాడో.. లేదో తెలుస్తుంది. అయితే, సెలక్టర్ల చైర్మన్ జార్జ్ బెయిలీ మాట్లాడుతూ.. 'కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ కోలుకుంటున్నారు. ఈ ముగ్గురూ టోర్నమెంట్ సమయానికి ఫిట్‌గా ఉంటారనే విశ్వాసం వ్యక్తంచేశారు. ఇటీవల జరిగిన బిగ్ బాష్ లీగ్ మ్యాచ్లో డేవిడ్ గాయానికి గురయ్యాడు. అలాగే హేజిల్‌వుడ్ కూడా గాయం తర్వాత యాషెస్ సిరీస్ కు దూరమైన విషయం తెలిసిందే.

**ఆస్ట్రేలియా జట్టు ఇదే..**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్ లెట్, కూపర్ కానెల్లీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్ వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మ్యాథ్యూ కునెమన్, గ్లెన్ మ్యాక్స్వెల్, మ్యాథ్యూ షార్ట్, మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జంపా

## బీబీఎల్‌లో 4 వేల పరుగులతో క్రిస్‌లిన్ రికార్డు



ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ క్రిస్ లిన్ సరికొత్త చరిత్ర స ృష్టించాడు. బిగ్ బాష్ లీగ్‌లో 4000 పరుగుల మైలురాయిని తాకిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. బ్రిస్బేన్ హీట్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. అతడు అడిలైడ్ స్ట్రైకర్స్ తరఫున ఆడుతున్నాడు. బిగ్ బాష్ లీగ్ 2025-26 సీజన్ లో జరిగిన 17వ మ్యాచ్‌లో క్రిస్ లిన్ ఈ మైలు రాయి అందుకున్నాడు. బ్రిస్బేన్ హీట్‌తో జరిగిన మ్యాచ్‌లో 41 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో 79 పరుగులు చేసిన లిన్ నాటౌట్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లో లిన్ 4000 వేల పరుగుల చారిత్రక మైలురాయిని అందుకోవడంతో పాటు అడిలైడ్ స్ట్రైకర్స్ జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించాడు. మొత్తం బిగ్ బాష్ లీగ్ కెరీర్‌లో 129 ఇన్నింగ్స్‌లు ఆడిన లిన్ 149.77 స్ట్రయిక్‌రేట్‌తో 32 అర్ధ శతకలు, ఒక సెంచరీ సాయంతో 4065 పరుగులు చేశాడు.

మొత్తంగా టీ20 కెరీర్‌లో 300 మ్యాచ్‌లు ఆడిన లిన్ 8636 పరుగులు చేశాడు. అందులో 57 అర్ధ సెంచరీలు, 6 సెంచరీలు ఉన్నాయి. పవర్ హిట్టర్‌గా పేరున్న లిన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కూడా మెరుపులు మెరిపించాడు. ప్రారంభంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తరఫున ఆడాడు. 2012-21 మధ్యలో 42 మ్యాచ్‌లు ఆడి 140.6 స్ట్రయిక్‌రేట్‌తో 10 అర్ధ సెంచరీల సాయంతో 1329 పరుగులు చేశాడు.

# సురేందర్ రెడ్డితో పవన్ కొత్త సినిమా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరోసారి ఇచ్చిన మాటకు కట్టుబడ్డారు. డిప్యూటీ సీఎం కాకముందు కమిట్ అయిన సినిమాకు పవన్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రెండేళ్ళ క్రితం పవన్ కళ్యాణ్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో మూవీ నిర్మించబోతున్నట్టు ప్రముఖ నిర్మాత రామ్ తాళ్ళూరి ప్రకటించారు. వక్కంతం వంశీ రచన చేస్తున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలు కూడా జరుపుకుంది. అయితే ఆ తర్వాత ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్ బిజీ కావడం, ఎన్నికల్లో హండ్రెడ్ పర్సంట్ స్ట్రయికింగ్ రేట్ తో ఘన విజయాన్ని సాధించి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పదవిని అలంకరించారు. దాంతో పవన్ కళ్యాణ్ అప్పటికే కమిట్ అయిన 'హరిహర వీరమల్లు, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాలను పూర్తి చేయాల్సిన పని పడింది. అధికార కార్యకలాపాలకు ప్రాధాన్యమిస్తూనే.. వీలు చూసుకుని అప్పటికే కమిట్ అయిన సినిమాను పూర్తి చేశారు. అలా ఆయన నటించిన 'హరి హర వీరమల్లు', 'ఓజీ' చిత్రాలు 2025లో వచ్చాయి. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ నూ పూర్తి చేశారు. ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది.




ఈ నేపథ్యంలో పవన్ కొత్త సినిమా గురించి కొంతకాలంగా రకరకాల ఊహాగానాలు వస్తున్నాయి. వాటికి కొత్త సంవత్సరం తొలిరోజునే ఫుల్ స్టాప్ పెట్టేశారు పవన్ కళ్యాణ్. ఇచ్చిన మాట ప్రకారం పవన్ కళ్యాణ్ దర్శకుడు సురేందర్ రెడ్డికే మూవీ చేయబోతున్నారు. దీన్ని రామ్ తాళ్ళూరి నిర్మించబోతున్నారు. అయితే ఈ సినిమా కోసం కొత్త బ్యానర్ ప్రారంభించినట్టు రామ్ తెలిపారు. ప్రస్తుతం జనసేన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రామ్ తాళ్ళూరి.. పవన్ కళ్యాణ్ ప్రేమ, ఆశీస్సులతో 'జైత్రరామ మూవీస్' పేరుతో కొత్త బ్యానర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సురేందర్ రెడ్డి, వక్కంతం వంశీ టీమ్ తో సినిమా చేయబోతున్నట్టు ప్రకటించారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు రావాల్సి ఉంది. ఎప్పుడు ఈ సినిమా సెట్స్ పైకి వెళ్ళుతుంది, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తెలియాల్సి ఉంది.

# స్పిరిట్.. ప్రభాస్ ఫస్ట్‌లుక్ అదుర్స్

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ స్పిరిట్. నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌తో పోస్టర్ విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండేజీలు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రీ నిలబడి సిగరెట్ వెలిగిస్తోంది.

రా అండ్ రస్టిక్ గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి యానిమల్ లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో 'ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్ ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కు, ప్రభాస్‌కు మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది.

పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా స్పిరిట్లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రీ కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన, తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి. టి- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.




# ఫిబ్రవరి 6న నవీన్‌చంద్ర హనీ

నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో కరుణ కుమార్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. ఓవీఏ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది. ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాపై దర్శకుడు మాట్లాడుతూ నిజ జీవిత సంఘటనల ప్రేరణతో తెరకెక్కిన చిత్రమిది అని తెలిపారు. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉంటుంది. సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలెవెన్స్, హారర్ అంశాల సమ్మేళనంతో రూపొందిన 'హనీ' ఫిబ్రవరి



6న ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. అజయ్ అరసాడ సంగీతం అందిస్తుండగా, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్, నగేష్ బన్నెల్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. హనీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో కొనగోలు చేసింది.

## రాజకీయనాయకుడిగా విష్వక్

'రాజకీయమంటే పులిమీద సవారిలాంటి దంటారు. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?' అని ప్రశ్నిస్తున్నారు విష్వక్సేన్. ఆయన కీలక పాత్రలో సాయి కిరణ్ రెడ్డి రూపొందిస్తున్న పొలిటికల్ థ్రిల్లర్ 'లెగసీ'. పాలిటిక్స్ ఈజ్ పర్సనల్ అనేది ఉప శీర్షిక. ప్రస్తుతం చిత్రీకరణ దశలోఉన్న ఈ మూవీకి సంబంధించి టైటిల్ టీజర్‌ను విడుదల చేశా రు.ఇందులో విష్వక్సేన్ రాజకీయ నాయకుడి గా భిన్నమైన పాత్రలో కనిపించారు. ఏక్తా రాథోడ్, రావు రమేష్, సచిన్ ఖేద్కర్, మురళీ మోహన్, కేకే మేనన్, తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# అంతకుమించి అనిపించేలా...

ప్రేక్షకులను విశేషంగా భయపెట్టి ఓ రేంజ్‌లో థ్రిల్ అందించిన సూపర్ నాచురల్ హర్రర్ థ్రిల్లర్ చిత్రం డీమాంటే కాలనీ. ఇప్పటికే రెండు భాగాలుగా వచ్చి ప్రేక్షకులను విశేషంగా భయ పెట్టి ఓ రేంజ్‌లో థ్రిల్ అందించిన సూపర్ నాచురల్ హర్రర్ థ్రిల్లర్ చిత్రం డీమాంటే కాలనీ. ఈ సిరీస్‌లో తొలి సినిమా 2015లో ఓ చిన్న చిత్రంగా వచ్చి అంచనాలను మించి విజయాన్ని సాధించింది. తర్వాత ఆ తర్వాత తొమ్మిదేండ్లకు రెండో భాగం వచ్చి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. అయితే.. ఇప్పుడు ఈ సినిమా మూడవ చివరి భాగం 'డిమాంటే కాలనీ.. ది ఎండ్ టూ పార్ అవే' విదేశాల్లో షూటింగ్ వేగంగా జరుపుకుంటోంది. గత పార్ట్‌లో ఉన్న అరుళ్ నిధి , ప్రియా భవానీ శంకర్, అరుణ్ పాండ్యన్. మీనాక్షి గోవిందరాజన్ ఇందులోనూ నటిస్తుండగా కొత్తగా మలయాళ నటి మియా జార్జ్, అర్చనా రవి చంద్రన్ ఈ సినిమాలోకి వచ్చారు.

గత రెండు చిత్రాలను మించి రెట్టింపు బడ్జెట్‌తో, అంతతకుమించిన అంతర్జాతీయ టెక్నీషియన్లతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం, జనవరి 1న రిలీజ్ చేసిన ఈ చిత్రం ఫస్ట్‌లుక్ స్టన్నింగ్‌గా ఉంది. హీరో పూర్తిగా దయ్యంగా మారి డిమాంటే రాయల్ ఛైర్‌లో కూర్చొని తదేకంగా చూస్తూ ఉన్న ఫొటో భయపెట్టేలా ఉంది. మాస్టర్‌మైండ్ అజయ్ జ్ఞానముత్తు ఈ మూవీకి సైతం దర్శకత్వం వహిస్తుండగా శ్యామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం ఈ ఏడాది ఆగస్టులో థియేటర్లకు రానుంది.




## పావలా శ్యామలకు సీపీ సజ్జనార్ పరామర్శ

నూతన సంవత్సర వేడుకలను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వినూత్నంగా జరుపుకొన్నారు. ఓ వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను పరామర్శించారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. నూతన సంవత్సర వేడుకలంటే కేవలం సంబరాలు, హంగులే కాదు.. ఆత్మీయతను పంచుకోవడం, బాధ్యతను గుర్తుచేసుకోవడం. ఇదే సంకల్పంతో ఈ ఏడాది తొలి రోజును నిరాడంబరంగా, సేవా దృక్పథంతో ప్రారంభించాను. సహచర పోలీసు అధికారులతో కలిసి కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించడం, అక్కడి 48 మంది పెద్దల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆనందాన్ని కలిగించింది. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలని పరామర్శించాను. కష్టకాలంలో ఉన్న ఆమెను ఆదుకుని, ఈ హెల్త్‌కేర్ సెంటర్లో చేర్పించిన తిరుమలగిరి ఏసీపీ రమేష్ చొరవ అభినందనీయం అని ప్రశంసించారు. వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి. మనల్ని కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రుల రుణం ఎంత సేవ చేసినా తీరనిది. ఆధునిక జీవనశైలి, ఒత్తిళ్ల సాకుతో వారిని వృద్ధాశ్రమాలకు పరిమితం చేయవద్దు. చరమాంకంలో వారికి కావాల్సింది ఆస్తులు కాదు.. పిల్లల ఆప్యాయత, నాలుగు తీపి మాటలు మాత్రమే. తల్లిదండ్రులను భారంగా కాకుండా.. బాధ్యతగా, దైవంగా భావిద్దాం. వారి సేవలోనే నిజమైన ఆనందాన్ని వెతుక్కుందాం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.